
ఆంధ్రజ్యోతి

పేజీలు 20

నాగర్‌కర్నూల్



శనివారం 5, ఆగస్టు 2017



తెలంగాణ సినిమాకు..

తొలి చరిత్ర కారుడిని..



- తండ్రి స్ఫూర్తితో మొగ్గదొడిగిన సాహిత్యాభిలాష
- ఇంటర్ చదివేటప్పుడే అచ్చయిన తొలి కవిత
- మినీ గ్రంథాలయంగా ఇల్లు
- దర్జీ పని చేసి పుస్తకాలు కొన్నారు
- అమ్మ బంగారం అమ్మి రేడియో కొన్న తండ్రి
- గుర్తింపు తెచ్చిన మలి దశ తెలంగాణ ఉద్యమం
- సినీ సాహితీ పరిశోధకుడు, రచయిత రమేశ్ బాబు

తెలుగు సినీ చరిత్రను గ్రంథస్థం చేశారు. ముంబైకి దీటుగా మన భాగ్యనగరంలో సినిమా పరిశ్రమ ఎదిగిందని సాధికారికంగా నిరూపించారు. ఎందరో మహానటులు, నటీ మణులు, దర్శకులు, నిర్మాతల జీవిత చరిత్రలను పాఠకులకు అందించారు. ఆయనే సినీ సాహితీ రచయిత, పరిశోధకుడు హెచ్ .రమేశ్ బాబు. తండ్రి సాహిత్యాభిలాష స్ఫూర్తితో రచనా వ్యాసంగాన్ని ప్రారంభించిన ఆయన తెలంగాణ సినిమాకు తొలి చరిత్రకారుడిగా ఎదిగారు. ప్రత్యేక తెలంగాణ సాధన ఉద్యమంతో వ్యక్తిగతంగా తనకు, తన పరిశోధకులకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందని చెప్తున్న రమేశ్ బాబు జీవన ప్రస్థానమే ఈ వారం జర్నీ...

● ఆంధ్రజ్యోతి, నాగర్‌కర్నూల్



సీఎం కేసీఆర్ నుంచి పురస్కారాన్ని అందుకుంటున్న రమేశ్ బాబు

రచనలు : కళాభారతి (2002), ఫాల్కే అవార్డుల విజేతలు (2003), సినీ పితామహుడు ఫాల్కే, కాంచనమాల, నెమలీక, విజేతలు, నంది అవార్డుల విజేతలు, వాహిని, మహానటి, సావిత్రి, ధ్రువతార, కన్నాంబ, తొలినాటి సినిమా పాటల పుస్తకములు, కెవి రెడ్డి వందేళ్ల స్మారకం, ఆదుర్తి సుబ్బారావు స్మారక రచన, ఇవే కాక మరికొన్ని పుస్తకాలకు ఎడిటర్‌గా, పబ్లిషర్‌గా పని చేశారు.

20

పురస్కారాలు : నెహ్రూ యూత్ అవార్డు (1997), జయప్రకాష్ నారాయణ మెమోరియల్ అవార్డు (2002), తెలుగు యూనివర్సిటీ సన్మానం (2015), తెలంగాణ ప్రభుత్వంచే సన్మానం (2015), తెలంగాణ ఎన్నారైలచే ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవన అవార్డు (2017)

తండాల్లో.. గిరిజనోత్సవం

శ్రావణమాసం వచ్చింది. గిరిజన తండాలకు పండుగ శోభను తెచ్చింది. ఈ మాసంలో గిరిజనులు ఉత్సాహంగా తొమ్మిది రోజుల పాటు జరుపుకొనే అద్భుతమైన వేడుక తీజ్. పెళ్లి కాని యువతులకే ప్రత్యేకమైన ఈ ఉత్సవాల్లో తండా వాసులందరూ భాగస్వాములవడం విశేషం. గతంలో తండాలకే పరిమితమైన ఈ పర్వదినాన్ని ఇప్పుడు పట్టణాల్లోనూ ఘనంగా జరుపుకుంటున్నారు. తీజ్ ఉత్సవాల ప్రారంభం సందర్భంగా ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం....

● అచ్చంపేట

- కన్నెపిల్లల కలల పండుగ తీజ్
- బంజారాల సంప్రదాయ వేడుక
- శ్రావణంలో ధూంధాంగా తొమ్మిది రోజులు



తీజ్ బుట్టలతో గిరిజనుల ఊరేగింపు (పాతచిత్రం)

బ్లాస్టింగులు ఆపాల్సిందే..

- బొల్లిగట్టు మైనింగ్ పనుల అడ్డగింత
- పంటలు దెబ్బతింటున్నాయని ఆవేదన
- ఎస్ఐతో సింగోటం గ్రామస్థుల వాగ్వాదం
- పోలీసుల హామీతో ఆందోళన విరమణ



మైనింగ్ పనులను ఆపాలని డిమాండ్ చేస్తున్న గ్రామస్థులు

ఉత్తీర్ణతా శాతాన్ని పెంచండి

- కలెక్టర్ శ్రీధర్
- కేజీబీవీ పాఠశాల ఆకస్మిక తనిఖీ

20

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

మిజిల్స్, రుబెల్లా టీకాలు పంపిణీకి పకడ్బందీ ప్రణాళిక

● జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుధాకర్‌లాల్



ఆంధ్రజ్యోతి, నాగర్‌కర్నూల్ : మిజిల్స్, రుబెల్లా వ్యాధినిరోధక టీకాల పంపిణీకి పకడ్బందీ ప్రణాళికలు రూపొందించామని జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుధాకర్‌లాల్ తెలిపారు. జిల్లాలో ప్రత్యేక సర్వే నిర్వ హించి 9నెలల నుంచి 15 సంవత్సరాల వయసు గల బాలబాలికలను గుర్తించే ప్రక్రియను పూర్తి చేశామన్నారు.

జిల్లాలో ఎంత మందికి టీకాలను వేయనున్నారు?

జిల్లాలోని నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్, కల్వకుర్తి నియోజకవర్గాలలో 9నెలల నుంచి 15 సంవత్సరాల వయసున్న బాల,బాలికలను గుర్తించాం. 2లక్షల 12వేల 894 మందికి మిజిల్స్, రుబెల్లా వ్యాధి నిరోధక టీకాలు వేస్తాం.

ప్రక్రియ ఎప్పుడు ప్రారంభమవుతుంది ?

ఆగస్టు 17 నుంచి మిజిల్స్, రుబెల్లా వ్యాధి నిరోధక టీకాలు వేసే కార్యక్రమం ప్రారంభమవుతుంది. ఇందుకు గాను వైద్య సిబ్బందిని సమాయత్తం చేస్తున్నాం. జిల్లాలోని అన్ని పాఠశాలలు, అంగన్‌వాడీ, ఆరోగ్య కేంద్రాల్లో టీకాలు వేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

నులి పురుగుల నివారణకు తీసుకుంటున్న చర్యలేంటి ?

జిల్లాలో 1నుంచి 19 సంవత్సరాల వయసున్న 2లక్షల 23వేల 501 మంది బాలబాలికలను గుర్తించాం. ఆగస్టు 10న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆల్బెండజోల్ మాత్రలు బాలబాలికలకు మింగించాలని నిర్ణయం తీసుకున్నాం. ఆగస్టు 10న అందుబాటులో లేని విద్యార్థులకు తిరిగి ఆగస్టు 23న మాత్రలిచ్చేలా చర్యలు తీసుకుంటాం.

అగ్ని ప్రమాదాలపై విద్యార్థినులకు అవగాహన

వనపర్తి: అగ్నిప్రమాదాలు-నివారణ గురించి అగ్నిమాపకశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం వనపర్తిలోని మహిళా డిగ్రీ గురుకుల కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అగ్నిమాపకశాఖ అధికారి రంజిత్‌రెడ్డి ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన రక్షణ, నివారణ మార్గాల గురించి ప్రదర్శనల ద్వారా వివరించారు. వంటగ్యాస్ సిలిండర్ నుంచి గ్యాస్ లీకేజీ అయ్యి రెగ్యులేటర్ వద్ద మంటలు చెలరేగినప్పుడు నీళ్లల్లో తడిపిన దుప్పటిని ఒక్కసారిగా సిలిండర్‌పై మూసి మంటలను ఆర్పివేసే విధానాన్ని, అలాగే మంటల్లో గాయపడిన వారిని ఎలా బయటికి తరలించాలి అనే అంశాలను ప్రదర్శించి చూపారు. కార్యక్రమంలో ఫైర్ ఎస్సై రంజిత్‌రెడ్డి పాల్గొన్నారు.

మందుల కులస్థులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

● మందుల కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈశ్వరయ్య

లీడర్ వాయిస్



కల్వకుర్తి రూరల్: కూడుపెట్టని కులవృత్తితో అష్టకష్టాలు పడుతున్న మందుల కులస్థులను ఎస్సీ జాబితాలో చేర్చి ఆదుకోవాలని మందుల కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వంటెద్దు ఈశ్వరయ్య ప్రభుత్వాన్ని కోరారు. గతంలో నాటు మందులను విక్రయిస్తూ జీవించే వారమని, అల్లోపతి మందుల రంగ ప్రవేశంతో వృత్తికి ఆదరణ తగ్గిపోయిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షలకు పైగా జనాభా కల్గిన మందుల కులస్థులు సంచార జీవనం సాగిస్తుండటంతో చాలా మందికి రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలకు నోచుకోలేదన్నారు. స్వగ్రామాన్ని విడిచి వివిధ రకాల వస్తువులను ఇంటింటికి తిరిగి అమ్ముకుంటున్నామన్నారు. ప్రభుత్వం చొరవ చూపి సబ్సిడీ రుణాలను మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు దృష్టి సారించి మందుల కులస్థులకు లబ్ధి చేకూర్చేలా సంక్షేమ పథకాలను అందించాలన్నారు. మందుల కులస్థులను ప్రభుత్వం బీసీలుగా గుర్తించిదని, ఎస్సీ జాబితాలోగైరాన్‌తండాలో ప్రారంభమైన తీజ్ వేడుకలు

- తండ్రి స్ఫూర్తితో మొగ్గతొడిగిన సాహిత్యాభిలాష
- దర్జీ పనిచేసి పుస్తకాలు, అమ్మ బంగారం అమ్మి రేడియో కొన్న తండ్రి
- గుర్తింపు తెచ్చిన మలి దశ తెలంగాణ ఉద్యమం

జర్నీ Journey

తెలంగాణ సినిమాకు తొలి చరిత్రకారుడిని..



అవార్డు అందుకుంటున్న రమేష్‌బాబు

ఆంధ్రజ్యోతి, నాగర్‌కర్నూల్ : తండ్రి సాహిత్యాభిలాష స్ఫూర్తిగా తెలంగాణ సినిమాకు తొలి చరిత్రకారుడయ్యాడు. ముంబైతో సమానంగా తెలంగాణలో సినిమా పరిశ్రమ ఎదిగిందని సాధికారికంగా నిరూపించాడు. 1896 లోనే హైదరాబాద్‌లో సినిమాల నిర్మాణానికి బీజం పడిందని ప్రపంచానికి తెలియజేశాడు. ఆయనే హెచ్.రమేష్‌బాబు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో హెచ్చార్‌గా సుపరిచితుడైన ఆయన గోపాల్‌పేట మండలం ఏదుల గ్రామవాసి. చాలా ఏళ్ల క్రితమే నాగర్‌కర్నూల్‌లో స్థిరపడ్డారు. సినీ సాహితీ రంగంలో ఆయన ప్రస్థానమే ఈ వారం జర్నీ...

ఇల్లే ఓ గ్రంథాలయం

కొల్లాపూర్ సంస్థానంలోని పెంట్లవెల్లి మా స్వగ్రామం. సక్కుబాయి తులసీరాం దంపతులకు జూన్ 20, 1966లో నేను జన్మించాను. నా చిన్న వయసులోనే మా తాత బాలాజీ చనిపోయారు. దీంతో మా మేన మామలు మమ్మల్ని గోపాల్‌పేట మండలం ఏదులకు తీసుకొచ్చారు. మా నాన్న దర్జీ (టైలర్) పని చేసి కుటుంబాన్ని పోషించేవాడు. రంగస్థల కళాకారుడైన ఆయనకు ఆయనకు సాహిత్యాభిలాష కూడా ఎక్కువ. ఆ కాలంలోనే వచనం, సంస్కృతం, కవిత్వానికి సంబంధించిన 500 పుస్తకాలను ఆయన సేకరించారు. ఏదులలో మా ఇల్లు చిన్నపాటి గ్రంథాలయంగా ఉండేది. ఒకటో తరగతి నుంచి ఏడవ తరగతి వరకు ఏదులలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నాను. నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేశాను. ఆ తర్వాత మహబూబ్‌నగర్‌లోని ఎంవీఎస్ కాలేజీలో ఇంటర్ వరకు చదివిన నేను, ఉస్మానియా యూనివర్సిటీలో బీఏ పూర్తి చేశాను. అనంతరం నాగార్జున యూనివర్సిటీలో ఎంఏ చేశాను.

ఇంటర్‌లోనే తొలి కవిత

ఇంట్లో చాలా పుస్తకాలుండడంతో ఏడవ తరగతి నుంచే చదవడం ప్రారంభించాను. సాహిత్యం, కవిత్వంపై అప్పుడే ఒక అవగాహన ఏర్పడింది. నేను చదువుకుంటున్న సమయంలోనే మా నాన్న అమ్మ ఒంటి మీద బంగారం అమ్మి రేడియో తీసుకొచ్చారు. ఊర్లో మొట్టమొదట రేడియో కొన్న వ్యక్తిగా మానాన్న ప్రసిద్ధి చెందారు. ఇంట్లో ఉన్న పుస్తకాలు రేడియో వినడం ద్వారా కలిగిన విజ్ఞానంతో నాకు క్రమంగా సాహిత్యాభిలాష పెరిగింది. తెలుగు భాషపై పట్టు కూడా ఏర్పడింది. దీంతో ఇంటర్ మొదటి సంవత్సరం చదివేటప్పుడే కవితలు రాయాలనే బలమైన సంకల్పం ఏర్పడింది. నా మిత్రుడు ప్రతాప్ కౌటిల్య అందించిన సలహాలు, సూచనలు కూడా అభ్యుదయ కవిత్వాలు రాయడానికి నాకు ఎంతగానో దోహదపడ్డాయి. మహాకవి శ్రీశ్రీ కవితల ప్రభావం కూడా నాపై బలంగా ఉండేది. 1986 జూలైలో సాహిత్య దుందుభీ అనే పత్రికలో నా మొదటి కవిత అచ్చయ్యింది. సాహిత్య ప్రపంచంతో ఏర్పడిన స్నేహాలు, పరిచయాలు నన్ను కాలమిస్ట్‌గా మార్చాయి. ఈ క్రమంలోనే 1989లో సినిమా వ్యాసాలు రాయడం మొదలుపెట్టాను. నా మొట్టమొదటి సినిమా వ్యాసం ఆంధ్రజ్యోతి వీక్లీలో కవర్‌పేజీ కథనంగా అచ్చయింది. సినీ నటుడు రాజ్‌కుమార్ పేరిట రాసిన ఆ కథనం బహుళ ప్రాచుర్యం పొందింది. 1935 నుంచి ఇప్పటి వరకు సినిమా సమాచారానికి సంబంధించిన ప్రతి పత్రికను సేకరించి భద్రపరిచాను. విజయ చిత్ర, గుండుసూది, సినివారంగం, ఫిల్మాలయ, చిత్ర, జ్యోతిచిత్ర తదితర 15 రకాల ప్రాచీన సినిమా పత్రికలు ఇప్పటికీ నావద్ద ఉన్నాయి. వాటిలో నుంచి 10 లక్షల పేజీలను హార్డ్‌డిస్క్‌లో భద్రపరిచాను.

పేరు తెచ్చిన పుస్తకాలు

తెలుగు చలన చిత్ర సీమలో అసమాన ప్రతిభను చూపిన వారిపై నేను రాసిన పుస్తకాలు ఒక రచయితగా నాకు ఆత్మసంతృప్తిని మిగిల్చాయి. దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు విజేతలపై 2003లో తెలుగులో నేను రాసిన మొదటి పుస్తకం ఎంతో కీర్తిని తెచ్చింది. దీని ఆధారంగానే దివంగత దాసరి నారాయణరావు ఆ పుస్తకాన్ని ఇంగ్లీష్‌లో అనువదించి అచ్చువేయించారు. ఫాల్కే జీవిత చరిత్రపై నేను రాసిన పుస్తకం కూడా ఎంతో విలువైన సమాచారాన్ని సినీ ప్రపంచానికి అందించింది. 1930-40 దశకాల్లో తెలుగుతెరను ఏలిన కాంచనమాల, కన్నాంబల చరిత్రను రాసే అవకాశం నాకు దక్కడం అదృష్టం

మహేష్‌బాబు ఓకే అన్నారు

కేవీ రెడ్డిపై నేను రాసిన పుస్తకం గురించి తెలుసుకున్న సినీ నటుడు కృష్ణ ఒకరోజు నన్ను తన ఇంటికి పిలిపించుకున్నారు. ఆదుర్తి సుబ్బారావుపై పుస్తకం రాయాల్సిందిగా కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన నేను, పుస్తకాన్ని రచించి ఆ ప్రతిని కృష్ణకు అందించాను. పుస్తకాన్ని చదివి ఎంతో ఆశ్చర్యానికి గురైన ఆయన ఆవిష్కరణ మహోత్సవం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ సభకు సినీ నటుడు మహేష్‌బాబు కూడా వస్తే బాగుంటుందనిపించి కృష్ణ వద్ద ప్రస్తావించాను. ఇలాంటి ఫంక్షన్లకు మహేష్‌బాబు రావడం చాలా కష్టమని ఆయన చెప్పారు. అయినా నా మనసు మారలేదు. మహేష్‌బాబు ఫోన్ నెంబర్ తీసుకొని నేనే నేరుగా మాట్లాడాను. ఆదుర్తి సుబ్బారావు వల్లనే మీ నాన్న సినీ పరిశ్రమలో నిలదొక్కుకున్నారు. ఆయన నట వారసత్వాన్ని మీరు కొనసాగిస్తున్నారు. పుస్తకావిష్కరణకు మీరు కూడా హాజరైతే బాగుంటుందని కోరాను. ఓకే నేనొస్తున్నానని చెప్పిన మహేష్‌బాబు ఆ వేడుకకు హాజరయ్యారు.

తెలంగాణ ఉద్యమంతో ప్రత్యేక గుర్తింపు

మలిదశ తెలంగాణ ఉద్యమంతో వ్యక్తిగతంగా నాకు, తెలంగాణ సినిమాపై చేసిన పరిశోధనలకు ప్రత్యేక గుర్తింపు వచ్చింది. తెలంగాణ జేఏసీలో కొనసాగుతూ ఉద్యమంలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నప్పుడు తెలంగాణలో సినిమా పుట్టుపూర్వోత్తరాల గురించి పరిశోధించాలనే ఆసక్తి కలిగింది. హైదరాబాద్‌లో ముంబైకి సమానంగా 1896లోనే సినిమా పరిశ్రమ అభివృద్ధి చెందిందని ఆధారాలతో సహా నిరూపించాను. 1930వ దశకంలో హైదరాబాద్‌లో 'ఫాదర్స్ లవ్' అనే మూకీ సినిమాను తీశారని నా పరిశోధనల్లో వెల్లడైంది. అందుకు సంబంధించిన డాక్యుమెంట్లు ముంబై ఫిల్మ్ ఆర్కైవ్స్‌లోని రికార్డుల్లో ఉన్నాయి..



రమేష్‌బాబు రచించిన పుస్తకాలు

2,500 సినిమా పాటలు

2012లో ఓ సినిమా లైబ్రరీని కొనుగోలు చేశారు. 2500 సినిమా పాటల పుస్తకాల కలెక్షన్ అది. వాటికి సంబంధించిన సాఫ్ట్ కాపీ కూడా తయారు చేయించారు. విజయచిత్ర సినిమా పత్రికలు అన్నింటినీ కొనుగోలు చేశారు. అది 1500 సినిమాల కలెక్షన్ . ఇలా మొత్తం 1935 నుంచి 1980 వరకు పది లక్షల పేజీలకు పైగా కలెక్ట్ చేశారు. ఇప్పటివరకు నాలుగున్నర వేల వ్యాసాలు రాశారు. అందులో 2వేల వరకు సినిమా వ్యాసాలే. లక్షకు పైగా సొంత ఖర్చుతో సినీ పత్రికలు కొనేశారు. మన తెలుగు రాష్ట్రాల్లో తెలుగు సినిమాల మీద సమగ్ర పరిజ్ఞానం ఉన్న ఓ అరడజను మందిలో హెచ్చార్ ఒకరు. ఇక తెలంగాణ నుంచి తొలి వ్యక్తి. హెచ్చార్ ప్రాణస్నేహితులతో పశ్చిమగోదావరికి చెందిన రామకృష్ణ, కడప జిల్లాకు చెందిన చంద్రశేఖర్, వారి సూచనల మేరకే తెలుగు సాహిత్యాన్ని అధ్యయనం చేశారు.

గైరాన్‌తండాలో తీజ్ వేడుకలు ప్రారంభం

చారకొండ: మండలంలోని శిర్సనగండ్ల గ్రామ పంచాయతీ పరిధిలోని గైరాన్ తండాలో శుక్రవారం తీజ్ వేడుకలు ప్రారంభమయ్యాయి. నిర్వాహకులు జకుడు నాయక్, బాలునాయక్, శివరాంనాయక్ మాట్లాడుతూ తండాలో కులదేవత మేరమ్మ భవాని దగ్గర మూడు ఫీట్లఎత్తు పందిరి వేసి దాని పైన చిన్నచిన్న బుట్టల్లో గోధుమలు, ఎరువులు పోసి తండా పెద్దల ఆధ్వర్యంలో పెళ్లి కాని ఆడ పిల్ల లతో 9 రోజుల పాటు పూజలు చేసి తీజ్ వేడుకలను వైభవంగా జరుపుకుంటామని తెలిపారు. 9వ రోజు బుట్టలో పెట్టిన గోధుమ మొలకలు ఎంత ఎక్కువగా పెరిగితే అంతబాగా వర్షాలు కురుస్తాయని గిరిజనుల నమ్మకం అన్నారు. పంటలు బాగా పండి జనం సుఖసంతోషలతో జీవించాలని ఆకాంక్షించారు. 9వరోజు మొల కెత్తిన బుట్టలు తండా సమీపంలోని నార్లకుంటలో నిమజ్జనం చేస్తామన్నారు. కార్యక్రమంలో ధావునాయక్, భీక్యనాయక్, గాంగ్యానాయక్, తండావాసులు పాల్గొన్నారు.



గోధుమలు, ఎరువులు కలిపి మేరమ్మ భవాని దగ్గర పెట్టిన గిరిజనులు

నిరంకుశ పోకడలు మానుకోవాలి

- ముఖ్యమంత్రికి టీడబ్ల్యూజేఎఫ్ నేతల హితవు



జేసీకి వినతిపత్రమిస్తున్న టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు

ఆంధ్రజ్యోతి, నాగర్‌కర్నూల్ : పత్రికలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ తన నిరంకుశ పోకడలను మానుకోవాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులు ఎ.పరిపూర్ణం, రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. రాంచందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండకింది మాధవరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి వ్యాఖ్యలను నిరసిస్తూ శుక్రవారం జాయింట్ కలెక్టర్ సురేంద్ర కరణ్‌కు వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనకు అనుకూలంగా లేని పత్రికలను దూషించడం, అప్రజాస్వామికమైన రీతిలో వ్యాఖ్యలు చేయడం ముఖ్యమంత్రి స్థాయికి తగదన్నారు. రాచరిక పాలనను తలపిస్తూ నిరంకుశంగా వ్యవహరించిన వారిని ప్రజలు సహించే స్థితిలో లేరన్నారు. ముఖ్యమంత్రి బేషరతుగా క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులు దానం శేఖర్, మల్లయ్య, కురుమూర్తి, ప్రసాద్, సుదర్శన్, శ్రీధర్, వెంకటేష్, పరమేశ్వర్, భాస్కర్‌బాబు, శేఖర్‌గౌడ్, కురుమూర్తి, రామకృష్ణ పాల్గొన్నారు.

విదేశీ విద్యకు దరఖాస్తు చేసుకోండి

ఆంధ్రజ్యోతి, నాగర్‌కర్నూల్ : జిల్లాలో డిగ్రీ ప్రొఫెషనల్ కోర్సులు పూర్తి చేసుకున్న 35 సంవత్సరాల లోపు ఎస్సీ విద్యార్థులు విదేశాలలో చదివేందుకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. యూఎస్ఎ, యూకె, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్‌లో విద్యనభ్యసించేందుకు ఆసక్తిగల వారు ఈ-పాస్ పోర్టల్‌లో దరఖాస్తులను నమోదు చేసుకోవాలని సూచించారు. మీసేవ నుంచి పొందిన కుల, ఆదాయం, జననధ్రువీకరణ పత్రాలతో పాటు ఆధార్‌కార్డు, ఈపాస్ ఐడినెం, విద్యా అర్హత ధ్రువీకరణ పాత్రాలను జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఈ నెల 11వరకు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

సీఎం క్షమాపణ చెప్పాలి

- ప్రజాసంఘాల ఐక్యవేదిక డిమాండ్

కందనూలు : ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న కమ్యూనిస్టులు, ఉద్యమకారులపై ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకొని క్షమాపణ చెప్పాలని తెలంగాణ సామాజిక ప్రజాసంఘాల ఐక్యవేదిక జిల్లా నాయకుడు ఆర్.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం కేసీఆర్ వ్యాఖ్యలకు నిరసనగా జిల్లా కేంద్రం ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ మాట్లాడిన తీరు, వాడిన పదజాలాన్ని ఖండిస్తున్నామన్నారు. ప్రజా సమస్యలు విస్మరించి ఫాంహౌజ్‌లో ఉంటున్న కేసీఆర్‌కు తెలంగాణ ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి హొందా తనాన్ని మరిచి దిగజారుడు వ్యాఖ్యలు చేయడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గూటవిజయ్, రమేష్, రామయ్య, విజయ్, శ్రీనివాస్, అయ్యుబ్, శివవర్మ, అశోక్, మధు పాల్గొన్నారు.



నాగర్‌కర్నూల్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు

దిగజారుడు వ్యాఖ్యలు మానుకోవాలి

-సీపీఐ జిల్లా కార్యదర్శి బాల్‌నర్సింహా



సమావేశంలో మాట్లాడుతున్న బాల్‌నర్సింహా

ముఖ్యమంత్రి కేసీఆర్ దిగజారుడు వ్యాఖ్యలను మానుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బాల్‌నర్సింహా అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ప్రజాసంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్‌నర్సింహా మాట్లాడుతూ ప్రజలకిచ్చిన హామీలను అమలు పరచడం లో ముఖ్యమంత్రి కేసీఆర్ విఫలమయ్యారన్నారు. తన చేతకాని తనాన్ని కప్పిపుచ్చుకొని, ప్రజలను మభ్య పెట్టడానికి ప్రతిపక్షాలపై అక్కాసు వెళ్లగక్కుతున్నారన్నారు. మూడేళ్ల పాలనలో ఏం సాధించారని ఆయన ప్రశ్నించారు. భూ కుంభకోణాలు, మియాపూర్ భూస్కాం, ఇసుక మాఫియా, నేరెల్ల ఘటన, అక్రమ కేసులు, నయీం కేసు పక్కకు మళ్లించడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ కాంగ్రెస్, వామపక్షాలపై విమర్శలు చేస్తూ తెలంగాణ భాష, సంస్కృతిని దిగజార్చుతున్నారన్నారు. పాలన వైఫల్యాలు, వాగ్దానాల అమలు కోసం కమ్యూనిస్టులు పోరాడుతుంటే ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. సీఎం తన వైఖరి మార్చుకోకపోతే పతనం తప్పదన్నారు. ఈ సమావేశంలో సీపీఐ, ప్రజా సంఘాల నాయకులు కేశవులుగౌడ్, భరత్, వంకేశ్వరం శ్రీను, చెన్నదాసు, రవీంద్రాచారి, కృష్ణాజి, బంగారయ్య, ప్రకాష్, ఎండి ఖాజా, మహేష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సంస్కారహీనుడు కేసీఆర్

- టీమాస్ ఫోరం జిల్లా కన్వీనర్ లక్ష్మణ్

తెలకపల్లి : ముఖ్యమంత్రి కేసీఆర్ కమ్యూనిస్టులపై హీనమైన భాషనుపయోగిస్తు సంస్కారహీనుడుగా మారాడని టీమాస్ ఫోరం జిల్లా కన్వీనర్ గోపాసు లక్ష్మణ్ విమర్శించారు. శుక్రవారం ముఖ్యమంత్రి వ్యాఖ్యలకు నిరసనగా టీమాస్ ఫోరం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం ముందు ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిస్టులపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణలో భూస్వామ్య వర్గాల పదజాలంలోంచి వచ్చినవేనని, వాటిని ప్రజాస్వామ్య వాదులందరూ ఖండించాలన్నారు. మానవాళికి వెలుగునిచ్చే సిద్ధాంతాన్ని కమ్యూనిస్టులు కరదీపికలుగా చేసుకొని ప్రజలకోసం ఎన్నో త్యాగాలు చేస్తుంటే వీరి చరిత్ర తెలియని ముఖ్యమంత్రి ఇష్టం వచ్చినట్లు మాట్లడడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు బిక్కుసాహెబ్, బి.హుస్సేన్, శ్రీను, రమేష్, శ్రీరాములు, బాబు, రాజారెడ్డి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



తెల్కపల్లిలో నిరసన వ్యక్తం చేస్తున్న టీమాస్ నాయకులు

విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా ప్రొసిడింగ్ అధికారి లక్ష్మయ్య

తాడూరు : ఉపాధి హామీ సిబ్బంది విధుల్లో అప్రమత్తంగా ఉండాలని లేకుంటే చర్యలు తప్పవని జిల్లా ప్రొసిడింగ్ అధికారి లక్ష్మయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఉపాధి హామీ నిధుల వినియోగంపై నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా 2016 జూన్ 1 నుంచి 2017 మే31 వరకు రూ. 3.18 కోట్లతో చేపట్టిన ఉపాధి పనులపై వారం రోజులుగా సామాజిక తనిఖీ బృందం నిర్వహించి నివేధికలు చదివి వినిపించారు. అనంతరం లక్ష్మయ్య మాట్లాడుతూ నిధుల వినియోగంలో అక్రమాలు జరిగాయని సిబ్బంది పనితీరు మార్చుకోవాలని సూచించారు. ఇకనుంచి ఉపాధిహామీ సిబ్బంది నియమ నిబంధనల మేరకు విధుల నిర్వహించాలని సూచించారు. అలా చేయనివారిపై వేటు తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏడీపీ శ్రీనివాస్, ఎస్ఆర్పీ వెంకన్న, ఎస్ఆర్పీ కో ఆర్డినేషన్ సుమన్, ఎస్పీఈఎం అజయ్, ఎంపీడీఓ చంద్రశేఖర్‌రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రశేఖర్, ఈఓపీఆర్డీ సురేందర్‌రెడ్డి, ఏపీఓ చంద్రసిద్ధార్థ, ఏపీఎం ఈశ్వర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ రాజ్ కార్యదర్శులు, సామాజిక తనిఖీ సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రొసిడింగ్ అధికారి లక్ష్మయ్య

అటవీశాఖ సిబ్బందికి నెమలి అప్పగింత



ఫారెస్టు సిబ్బందికి నెమలిని అప్పగిస్తున్న గ్రామస్థులు

బిజినేపల్లి : మండలంలోని మంగనూరు గ్రామంలోని పాడుబడ్డ బావిలోని ముళ్ల పొదల్లో శుక్రవారం జాతీయపక్షి నెమలి చిక్కుకుంది. గమనించిన గ్రామస్థులు శ్రీనివాస్‌రెడ్డి, పాండురంగారెడ్డి, కృష్ణయ్య బయటకు తీసి ఎస్సై ప్రదీప్‌కుమార్‌కు సమాచారమందించారు. ఆయన ఆధ్వర్యంలో గ్రామస్థులు అటవీ శాఖ సిబ్బంది రాజు, రాములుకు నెమలిని అప్పగించారు. వారు అల్లిపూర్ అటవీ ప్రాంతంలో వదిలేశారు.

చిరుత సంచారంతో ఆందోళన

బిజినేపల్లి: మండలంలోని మహదేవునిపేట గ్రామ సమీపంలో చిరుతపులి సంచరించినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం మహదేవునిపేట ఊరచెరువు వెనుక భాగంలో ఉపాధిహామీ టెక్నికల్ అసిస్టెంట్ ముజీబ్, ఫీల్డ్ అసిస్టెంట్ కుర్మయ్య కూలీలతో కలిసి కొలతలు నమోదు చేస్తున్నారు. అదే సమయంలో చెరువుకట్టపై నుండి కిందికి వెళ్తున్న చిరుతను వారు గమనించి భయాందోళనతో వారు గ్రామానికి పరుగు తీసినట్లు వారు తెలిపారు. గ్రామానికి చేరుకొని చిరుత సమాచారం గురించి అధికారులకు అందించారు. వెంటనే పోలీసులు, ఫారెస్టు అధికారులు అక్కడికి చేరుకొని చిరుతపులి సంచరించిన ప్రదేశాన్ని పరిశీలించారు. కాగా వారికి ఎలాంటి ఆనవాళ్లు లభించలేదు. గంగారం గ్రామం అటవీ ప్రాంతానికి సమీపంలో ఉండడం వల్ల చిరుతపులి సంచరించి ఉండొచ్చని ఫారెస్టు అధికారులు అనుమానం వ్యక్తం చేశారు.

భూ కబ్జాదారుల
ఆగడాలను అరికట్టాలని వినతి



ధర్నా చేస్తున్న వైఎస్ఆర్‌సీపీ నాయకులు

వనపర్తి: జిల్లాలో పెరుగుతున్న భూ కబ్జాదారుల ఆగడాలను అరికట్టాలని వైఎస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో శుక్రవారం జాయింట్ కలెక్టర్ నిరంజన్ రావుకు వినతి పత్రం అందచేశారు. వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు మద్దిరాల విష్ణువర్దన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పలు ప్రాంతాలలో కొందరు భూ కబ్జాలకు పాల్పడుతున్నారని అన్నారు. పెద్దమందడి మండలం మనిగిల్ల శివారులో సర్వే నెంబర్ 540, 616 వరకు దాదాపు 600 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని ఆయన ఆరోపించారు. గతంలో కూడా ఈ అంశంపై కలెక్టర్‌కు పిర్యాదు చేశామని అయినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూమిని కాపాడి పేద దళితులకు పంపిణీ చేయాలని డిమాండు చేశాడు. కార్యక్రమంలో పార్టీ నాయకులు భాస్కర్, వెంకటేష్, దేవాచారి, సత్యంచారి, చంద్రశేఖర్ యాదవ్, ఎండి. షఫీ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లో
మధ్యాహ్న భోజనాన్ని ప్రవేశపెట్టాలి



నూతన కమిటీతో జిల్లా అధ్యక్షులు సైదులు

అచ్చంపేట అర్బన్: ప్రభుత్వ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధం సైదులు అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతన కమిటీని జిల్లా అధ్యక్షులు వర్ధం సైదులు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యక్షులుగా రేణుకుమార్, ఉపాధ్యక్షులు రమేష్, ఈశ్వర్, సహాయ కార్యదర్శులు మల్లేష్, శ్రీకాంత్‌లతో పాటు గర్ల్స్ కన్వీనర్‌గా మౌనిక, కో కన్వీనర్ అనితలతో పాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు
-తహసీల్దార్ చంద్రశేఖర్

తాడూరు : ఎలాంటి పర్మిషన్లు లేకుండా అక్రమంగా ఇసుకను తరలించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ చంద్రశేఖర్ హెచ్చరించారు. గురువారం రాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్టుగా గమనించి కొంతమంది తాడూరు గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకున్నారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్నటువంటి తాడూరు గ్రామానికి చెందిన 4ట్రాక్టర్లను పోలీసులు స్వాధీనపర్చుకొని శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో అప్పగించారు. పట్టుబడిన నాలుగు ట్రాక్టర్లకు ఒక్కో ట్రాక్టర్‌కు 3వేల చొప్పున 12,000 రూపాయలు జరిమానా చొప్పున తహసీల్దార్ విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఎలాంటి పర్మిషన్లు లేకుండా ఎవరైనా ఇసుక తరలిస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు.



పట్టుబడిన ఇసుక ట్రాక్టర్లు

తగ్గని మోత భారం

- ప్రభుత్వ ఆదేశాలు బేఖాతర్
- అధిక బరువుతో అనారోగ్యం బారిన విద్యార్థులు
- పట్టించుకోని విద్యాశాఖాధికారులు



అధిక బరువున్న బ్యాగులను మోస్తున్న విద్యార్థులు

వనపర్తి విద్యావిభాగం: విద్యార్థులు కిలోల కొద్ది పుస్తకాలు మోస్తూ అనారోగ్యానికి గురవుతున్నారని గ్రహించిన ప్రభుత్వం ప్రక్షాళన చర్యలు చేపట్టింది. బ్యాగు బరువును తగ్గిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలు జారీ చేసి రోజులు గడుస్తున్నా ఎక్కడ కూడా బరువు తగ్గిన దాఖలాలు కన్పించడం లేదు. బండెడు పుస్తకాల బరువుతో నడుం వంగిపోతున్న బాల్యానికి ఊరటనివ్వాలని ఆదేశాలు జారీ చేస్తే ప్రైవేట్ పాఠశాలలు భేఖాతర్ చేస్తున్నాయి. జిల్లాల్లో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు పుస్తకాలు, మెటీరియల్ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద దోచుకుంటున్నాయి. వాటిని అరికట్టడంలో జిల్లా విద్యాశాఖ విఫలమైందని చెప్పవచ్చు. విద్యార్థులకు విషయ పరిజ్ఞానం, అవగాహన, మానసిక ఎదుగుదలకు తోడ్పడేలా బోధన కొనసాగించాలని పాఠశాలలను రాష్ట్ర విద్యాశాఖ ఆదేశించింది. అయితే ప్రభుత్వ ఆదేశాలు అమలు చేయాల్సిన విద్యాశాఖాధికారులు క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేపట్టకపోవడంతో ప్రైవేట్ పాఠశాలల ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతున్నాయి.

జిల్లాలో 713 పాఠశాలలు..

జిల్లాలో 713 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. అందులో 98 వేలకు పైగా విద్యార్థులు చదువుకుంటున్నారు. ఇందులో 536 ప్రభుత్వ పాఠశాలలు, 170కి పైగా ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. చిన్నారులు పుస్తకాల అధిక బరువు మోస్తూ అనారోగ్యం బారిన పడుతున్నారు. విద్యాశాఖాధికారులు ప్రభుత్వ ఆదేశాలు అమలు చేయడంలో విఫలమవుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మార్గదర్శకాలు..

- రాష్ట్ర అకాడమిక్ అథారిటీ, ఎస్‌సీఆర్‌టీ నిర్దేశించిన పాఠ్య పుస్తకాలను మాత్రమే ఉపయోగించాలి.
- ఎస్‌సీఆర్‌టీ నిర్దేశించిన పుస్తకాల సంఖ్య దాటరాదు.
- కాన్సెప్ట్‌ని విద్యార్థులు అవగాహన చేసుకునేలా చేయాలి. భావ వ్యక్తికరణకు స్వేచ్ఛ ఇవ్వాలి.
- విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి పాటుపడాలి.
- ఆటలు, కళలు, సాంస్కృతిక విభాగాల్లో పాల్గొనేలా విద్యార్థులను ప్రోత్సహించాలి.

తీసుకోవాల్సిన చర్యలు

- ఏ రోజు ఏ పాఠ్యపుస్తకాలను, నోట్ పుస్తకాలను తీసుకురావాలో ముందుగానే చెప్పాలి.
- బ్యాగు విద్యార్థికి సౌకర్యంగా ఉండేటట్లు తల్లిదండ్రులు చూసుకోవాలి.
- బరువైన స్కూల్ బ్యాగ్‌ల ద్వారా వచ్చే ఆరోగ్య సమస్యల గురించి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు ప్రధానోపాధ్యాయులు కౌన్సెలింగ్ ఇవ్వాలి.

విద్యార్థులను చూస్తుంటే బాధగా ఉంది



ప్రభుత్వ ఆదేశాలను పాఠశాలలు పట్టించుకోవడంలేదు. విద్యార్థులు అధిక బరువు గల బ్యాగులు మోసుకుంటూ వెళ్తుంటే బాధేస్తోంది. విద్యాశాఖాధికారులు ప్రభుత్వ ఆదేశాలను పకడ్బందీగా అమలయ్యేలా తనిఖీలు చేపట్టాలి.

- ఆశన్న

నిబంధనలు పాటించకుంటే చర్యలు



పాఠశాలలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుచుకోవాలి. ప్రభుత్వ నిబంధనలను దిక్కరిస్తే అలాంటి పాఠశాలపై చర్యలు తీసుకుంటాం. జీవో ప్రకారం అన్ని పాఠశాలల్లో అవగాహన కల్పించాం. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నడుచుకోకుంటే కఠిన చర్యలు తీసుకుంటాం.

సుశీంధర్ రావు, డీఈవో

జీవో ప్రకారం పాఠశాలలు నడిచే విధంగా చర్యలు తీసుకోవాలి



జిల్లా విద్యాశాఖ ప్రత్యేక చొరవ తీసుకోవాలి. విద్యార్థులకు అనవసరమైన పాఠ్యపుస్తకాలు, మెటీరియర్, నోట్ పుస్తకాలు అంటూ మోయించకుండా చూడాలి. 1, 2వ తరగతి విద్యార్థులు కూడా 4, 5 కేజీల వరకు పుస్తకాల బ్యాగును భుజాన వేసుకొని వెళ్తుంటే బాధగా ఉంది.

- సురేష్

బైక్ ఢీకొని యువకుడి మృతి

దోమలపెంట: బైకుపై ప్రయాణిస్తున్న యువకుడు వేగంగా కరెంట్ స్తంబాన్ని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందిన ఘటన అమ్రాబాద్ మండలం వటువర్లపల్లిలో చోటుచేసుకుంది. ఎస్సై కృష్ణయ్య తెలిపిన వివరాల ప్రకారం వటువర్లపల్లి గ్రామానికి చెందిన చిగుర్ల గాలయ్య(22) తన మిత్రులైన రాజు, భాస్కర్‌లతో కలిసి బైక్‌పై గ్రామ సమీపంలో ఉన్న బొరెడ్డి పల్లిబావి చెరువు వద్దకు వెళ్ళి తిరిగి వస్తుండగా వేగంగా వచ్చిన బైక్ అదుపు తప్పి కరెంట్ స్తంబానికి ఢీకొట్టింది. దీంతో గాలయ్య అక్కడికక్కడే మృతి చెందగా మిగతా ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని వటువర్లపల్లి వైద్య చికిత్స నిమిత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. మృతుడికి రెండు నెలల క్రితమే తిర్మలాపూర్ గ్రామానికి చెందిన అంజమ్మతో వివాహం అయ్యింది. సంఘటన స్థలాన్ని పరిశీలించి ప్రమాదానికి గల కారణాలు దర్యాప్తు చేస్తున్నామన్నారు. పోస్టుమార్టం కొరకు మృతదేహాన్ని అమ్రాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు.



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్సై

ఆర్టీసీ కార్మికుల
సమస్యల పరిష్కారమే టీఎంయూ లక్ష్యం

టీఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వత్థామరెడ్డి

వనపర్తి టౌన్: ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు టీఎంయూ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని టీఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వత్థామరెడ్డి అన్నారు. శుక్రవారం వనపర్తి ఆర్టీసీ డిపో ముందు టీఎంయూ నూతన కార్యాలయాన్ని ప్రారంభించి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల పెండింగ్‌లో ఉన్న 2013 పేస్కేల్ బకాయిలను 50 శాతం ఇప్పించామని ఇతర బకాయిలను బాండ్లరూపంలో ఇప్పించినట్లు చెప్పారు. పెండింగ్‌లో ఉన్న 2012 లీవ్ఎన్‌క్యాష్‌మెంట్ డబ్బులు ఇప్పించిన ఘనత, మాదేనని అన్నారు. యూనిఫాం బకాయిలు 50 శాతం ఇప్పించామని అన్నారు. మిగతావి కూడా ఈ నెలలో ఇప్పిస్తామన్నారు. చనిపోయిన ఉద్యోగుల పిల్లలకు 15 వందల మందికి ఉద్యోగాలు ఇప్పించామన్నారు. చనిపోయిన కుటుంబాలకు ఉద్యోగం వద్దనుకుంటే గతంలో లక్ష ఇచ్చే వారని దానిని రూ. 5 లక్షలకు పెంచాలన్నారు. ఆర్టీసీలో కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయించామని అన్నారు. టీఎంయూకు రాష్ట్రవ్యాప్తంగా 90 శాతం మద్దతు ఉందని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ థామస్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు చలపతిరెడ్డి, మారయ్య, రాష్ట్ర కార్యదర్శులు మోహన్‌లాల్, వహీద్, జీఎల్ గౌడ్, రవీందర్‌రెడ్డి, డీఎస్ చారీ, కాశీ విశ్వనాథ్, నీలస్వామి, గోపి, డీబీకే రెడ్డి, కృష్ణ, వీఎస్. రెడ్డి, భాస్కర్, రమేష్ పాల్గొన్నారు.



టీఎంయూ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న అశ్వత్థామరెడ్డి

తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక
రాష్ట్ర కార్యదర్శిగా కార్వంగ ఆనంద్‌గౌడ్

కల్వకుర్తిఅర్బన్ : తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక (టీవీయూవీ) రాష్ట్ర కార్యదర్శిగా కల్వకుర్తికి చెందిన కార్వంగ ఆనంద్‌గౌడ్ నియమితులయ్యారు. హైదరాబాద్‌లోని ఓయూ ఆవరణలో టీవీ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీమ్ పాషాలు తనకు నియామక పత్రాన్ని ఇచ్చారని శుక్రవారం ప్రకటనలో ఆనంద్‌గౌడ్ తెలిపారు.

కేజీబీవీని తనిఖీ చేసిన ఆర్డీఓ



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ఆర్డీవో

కల్వకుర్తిఅర్బన్: కస్తూర్బాగాంధీ విద్యాలయాన్ని ఆర్డీవో రాజేష్ కుమార్ శుక్రవారం తనిఖీ చేశారు. పాఠశాలలోని వసతులు, భోజనం, రికార్డులను పరిశీలించారు. విద్యార్థినుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో తాగునీటి సమస్య పరిష్కరించాలని, ప్రహరి, ల్యాబ్ సౌకర్యం కల్పించాలని విద్యార్థినులు కోరారు. స్పందించిన ఆయన మౌలిక వసతుల కల్పనకు కలెక్టర్‌కు నివేదిస్తానని హామీ ఇచ్చారు.

దయా గుణాన్ని పెంపొందించుకోవాలి

● ఎస్‌ఐ జలంధర్



వాల్ ఆఫ్ కైండ్‌నెస్‌ను ప్రారంభిస్తున్న ఎస్‌ఐ

కల్వకుర్తి అర్బన్ : సమాజంలో తోటివారి పట్ల దయాగుణాన్ని పెంపొందించుకోవాలని ఎస్‌ఐ జలంధర్ అన్నారు. స్వామి వివేకానంద సేవా బృందం ఆధ్వర్యంలో స్థానిక డీసీసీబీ బ్యాంక్ ఎదురుగా ఏర్పాటు చేసిన వాల్‌ఆఫ్ కైండ్‌నెస్‌ను శుక్రవారం ఎస్‌ఐ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇళ్లల్లో వృథాగా పడి ఉన్న వస్తువులను ఇక్కడికి తీసుకొస్తే వాటిని నిరుపేదలకు అందిస్తామని తెలిపారు. మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన స్వామి వివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివను ఎస్‌ఐ అభినందించారు. కార్యక్రమంలో డీసీసీబీ మేనేజర్ రమేష్, స్వామి వివేకానంద సేవా బృందం సభ్యులు మహేష్, శ్రీకర్, వెంకటయ్య, నాగార్జున, రామకృష్ణ, రాజు, అఖిల్‌లు, శ్రీనివాసాచారి పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తిఅర్బన్: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పట్టణానికి చెందిన కుడుముల కృష్ణారెడ్డి(కేకే) కుటుంబ సభ్యులను శుక్రవారం ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గుర్కాజైపాల్ యాదవ్, ఎడ్మ కిష్టారెడ్డిలు పరామర్శించారు. మృతదేహం వద్ద పూలమాలలు ఉంచి నివాళులర్పించారు. కేకే మంచి స్వభావంతో అందరి అభిమానాలు చూరగొన్నారని, ఆయన లేనిలోటు పూడ్చలేనిదని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ వెంట కల్వకుర్తి మాజీ సర్పంచులు బృంగి ఆనంద్‌కుమార్, పసుల సుదర్శన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ పర్వతాలు గౌడ్ ఉన్నారు.

నాటిన మొక్కలను సంరక్షించాలి : ఎస్‌ఐ

కల్వకుర్తి అర్బన్: మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యతను ప్రతిఒక్కరూ తీసుకోవాలని ఎస్‌ఐ జలంధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని కృష్ణవేణి స్కూల్‌లో శుక్రవారం ఏర్పాటుచేసిన హరితహారం కార్యక్రమానికి హాజరైన ఆయన విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. మొక్కలను విరివిగా నాటితే వర్షాలు సమృద్ధిగా కురుస్తాయన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్మీం క్షీర.. సముద్ర రాజతనయాం

● భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు ● ఆలయాల్లో శ్రావణ శోభ





పట్టణంలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో శ్రావణ శుక్రవారం వ్రతాల్లో పాల్గొన్న మహిళలు

కల్వకుర్తిఅర్బన్: శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని పట్టణంలోని పలు దేవాలయాల్లో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మహిళలు పెద్దఎత్తున పాల్గొని వరలక్ష్మి, సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించారు. లలితా సహస్రనామ పారాయణం చేపట్టారు. ఆలయ నిర్వాహకులు జూలూరి చంద్రమౌళి, జూలూరి రమేష్ బాబులతో పాటు వనితాక్లబ్ సభ్యులు వాసవీ మాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు ఆలయంలో భక్తులకు విశాల వసతి ఏర్పాటుచేశారు. అలాగే స్థానిక శిశుమందిర్ పాఠశాలలో శ్రావణ శుక్రవారం వేడుకలు నిర్వహించారు. పట్టణంలోని వెంకటేశ్వరస్వామి, ఆంజనేయస్వామి, ఇతర దేవాలయాలను భక్తులు సందర్శించి మొక్కులు తీర్చుకున్నారు.

9 నుంచి ఈదమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన

● వాల్‌పోస్టర్‌ను విడుదల చేసిన పంచాయతీ చైర్మన్ శ్రీశైలం

కల్వకుర్తిఅర్బన్: పట్టణంలో ఈనెల 9 నుంచి 13 వరకు ఈదమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం, పోచమ్మ తల్లి బోనాలను నిర్వహించనున్నట్లు నగర పంచాయతీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం ఉత్సవాలకు సంబంధించి వాల్‌పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. 9న విఘ్నేశ్వర పూజ, యాగశాల ప్రవేశం, జలధివాసం, ఊరేగింపు, 10న మండపారాధాన, ఈదమ్మ తల్లి విగ్రహ ప్రతి ష్ఠాపన, అభిషేకాలు, మహంకాళి హారతి, 12న నజరు బోనం, 13న సైతం బోనాలను ఉంటాయని చైర్మన్ శ్రీశైలం తెలిపారు. కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు డి.జగదీష్, కోశాధికారి శేఖర్, దేవస్థాన కమిటీ అధ్యక్షుడు ఎట్టయ్య, కోశాధికారి సంతోష్ పాల్గొన్నారు.

లింగారెడ్డిపల్లిని సందర్శించిన అధికారులు

● గ్రామ సౌకర్యాలు, జనాభాపై ఆరా

● ఉన్నతాధికారులకు నివేదిస్తామని వెల్లడి

వెల్దండ : మండలంలోని పోతేపల్లి గ్రామ పంచాయతీలోని లింగారెడ్డిపల్లిని పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతూ ఇటీవల మండల జెడ్పీటీసీ సభ్యురాలు వావిళ్ల వెంకటమ్మ కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారికి వినతిపత్రం ఇచ్చారు. ఈ మేరకు జిల్లా అధికారుల ఆదేశానుసారం ఈఓపీఆర్‌డీ వెంకటేష్, గ్రామ కార్యదర్శి శ్రీను శుక్రవారం గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలోని జనాభా, ఓటర్ల సంఖ్య, మౌలిక వసతుల గురించి జడ్పీటీసీ సభ్యురాలు వెంకటమ్మ, సర్పంచ్ మంగమ్మలను అడిగి తెలుసుకున్నారు. సేకరించిన సమాచారాన్ని ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు అలీ, శ్రీను, మల్లేష్‌లు పాల్గొన్నారు.

సీఎం వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

కల్వకుర్తిఅర్బన్: కమ్యూనిస్టులపై చేసిన వ్యాఖ్యలను ముఖ్యమంత్రి కేసీఆర్ తక్షణమే ఉపసంహరించుకోవాలని సీఐటీయూ జిల్లా నాయకులు ఆంజనేయులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చిలుకా బాల్‌రెడ్డిలు డిమాండ్ చేశారు. పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజలపక్షాన నిలబడుతున్న వారిపై సీఎం కేసీఆర్ కక్ష సాధింపులకు పూనుకుంటున్నారని పేర్కొన్నారు. మూడేళ్ల పాలనలో అన్నిరంగాల్లో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి విజ్ఞతగా వ్యవహరించాలని కోరారు. కార్యక్ర మంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, వ్య.కా.సం జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, నాయకులు రమేష్, మను, రవీందర్, సంతోస్, రమేష్‌యాదవ్, శేఖర్, శేఖర్ పాల్గొన్నారు.

కేసీఆర్ వ్యాఖ్యలపై నిరసన

వెల్దండ: ముఖ్యమంత్రి కేసీఆర్ వామపక్షాలను విమర్శిస్తూ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ శుక్రవారం ప్రజాసంఘాలు నిరసన తెలిపాయి. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి లక్ష్మణ్ ఆధ్వర్యంలో నాయకులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ నిరంకుశ ధోరణిని ప్రశ్నించే పార్టీలు, పత్రికలను చులకన చేసి మాట్లాడడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. నాయకులు భీమరాజు, హన్మంతు, శేఖర్, రవి, రామస్వామి పాల్గొన్నారు.

హామీలు అమలు చేయకుండా అడ్డగోలు మాటలా ?

చారకొండ: ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రశ్నించిన వారిపై విషంకక్కుతూ కొడుకుల్లరా అని అనడం ముఖ్యమంత్రి స్థాయికి తగదని సీపీఎం మండల కార్యదర్శి బండపల్లి బాలస్వామి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిరంతరం ప్రజలపక్షాన నిలబడి పోరాటం చేస్తున్నది, అలాగే తెలంగాణ గడ్డపై రజాకర్లను తరిమికొట్టిన చరిత్ర కమ్యూనిస్టులదేనని, అలాంటి చరిత్రను మరిచిపోయి అడ్డగోలుగా మాట్లాడడం మానుకోవాలని అన్నారు. కార్యక్రమంలో వ్య.కా.సం. మండలాధ్యక్షుడు మానుపాటి వెంకటయ్య,నాయకులు పాల్గొన్నారు.

సినిమా గైడ్



పార్థసారథి	- దండుపాళ్యం 2
అశోక	- ఫిదా
నేషనల్	- వైశాఖం

వెల్దండ అధికారులు

గిరికుమార్ కల్కోటే - సీఐ - 9848996048
సైదులు - తహసీల్దార్ - 9000101462
ముత్యాల రామ్మూర్తి - ఎస్‌ఐ - 9440900907
వెంకటేశ్వరరావు - ఎంపీడీఓ - 8008901027
మంజుల - వ్యవసాయాధికారిణి - 7288894317
రాములు - ఏపీఎం - - 8790990686
అమర్‌సింగ్ - ట్రాన్స్‌కో ఏఈ - 9440813451
చంద్రశేఖర్ - ఏఈ పీఆర్ - 9490502030

జూపల్లిలో బోరు డ్రిల్లింగ్

చారకొండ: మండలంలోని జూపల్లి గ్రామంలో శుక్రవారం పంచాయతీ నిధులతో నూతన బోరుడ్రిల్లింగ్ పనులను సర్పంచ్ చందూలాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న తాగునీటి ఇబ్బందులను తొలగించేందుకే బోరు డ్రిల్లింగ్ పనులను చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కడారి జంగయ్య, ముత్తయ్య, బాలస్వామి, ప్రశాంత్, తిరుపతయ్య వార్డు సభ్యులు పాల్గొన్నారు.

రేపు బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం

ఊరుకొండ: మండల కేంద్రంలోని వెంకటబలరామయ్య పాఠశాల ఆవరణలో ఆదివారం ఉదయం 10గంటలకు బీజేపీ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ మండలాధ్యక్షుడు వెంకటనర్స్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

కార్మికుల వేతనాలు పెంచాలి

కల్వకుర్తి రూరల్: సూర్యలత స్పిన్నింమిల్లు యాజమాన్యం దిగివచ్చి కార్మికుల వేతనాలను పెంచాలని కార్మిక సంఘం నాయకులు యాదయ్య, మాసయ్య, దస్తగిరిలు డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్‌ల సాధన కోసం మార్చాలలో కార్మికులు చేపట్టిన దీక్షలు 25వ రోజుకు చేరాయి. దీక్షలో కె.యాదయ్య, శివయ్య, బాషా, నాగరాజు, లింగమయ్య, ఎసన్న, రాజెంద్రప్రసాద్ పాల్గొన్నారు.

శ్రీ సాయి డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

కల్వకుర్తిఅర్బన్: పట్టణంలోని శ్రీ సాయి డిగ్రీ కళాశాల విద్యార్థులు సెకండ్ సెమ్ ఫలితాల్లో టౌన్ టాపర్లుగా నిలిచారు. మొదటి, సెకండ్ సెమ్‌లో ఎంపీసీఎస్‌లో సఫియాసుల్తానా 9.85 టౌన్ టాపర్‌గా స్థానం సంపాదించుకుంది. ఎంపీసీలో కే.రేణుకా 9.67, బీఏ అమ్రినాబేగం 9.26, బీజెడ్సీలో ప్రణయశ్రీ 9.26జీపీఎ సాధించారు. వీరిని కరస్పాండెంట్ జగదీశ్వర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు అధ్యాపకులు అభినందించారు.

నాణ్యమైన భోజనం అందించాలి

- మండల ప్రత్యేకాధికారి దస్తగిరి

బల్మూర్: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మండల ప్రత్యేకాధికారి దస్తగిరి అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్టోర్‌రూమ్, కూరగాయాలు, రిజిష్టర్‌లను పరిశీలించారు. మెనూ పాటించకుంటే తమ దృష్టికి తేవాలని విద్యార్థినులకు సూచించారు.

ఉప్పునుంతల: మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని మండల ప్రత్యేకాధికారి భాస్కర్, ఆర్టికల్చర్ అధికారి మహేశ్వరీ, ఎంపీడీఓ లక్ష్మణ్‌రావు పరిశీలించి ఈ సందర్భంగా వారు విద్యార్థుల హాజరు రిజిష్టర్లు, మెనూ వివరాలు, మౌళిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో బాత్‌రూంలు తక్కువగా ఉన్నందున ఇబ్బందిగా ఉందని విద్యార్థినులు వారికి వివరించారు.

బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్‌గా లక్ష్మణ్


లక్ష్మణ్

అచ్చంపేట: భారతీయ జనతాపార్టీ యువమోర్చా అసెంబ్లీ కన్వీనర్‌గా బల్మూర్ మండలం తోడేళ్లగడ్డ గ్రామానికి చెందిన లక్ష్మణ్ నియమితులయ్యారు. శుక్రవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం శశిధర్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు అభిలాష్‌రెడ్డి లక్ష్మణ్‌కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో యువతను పార్టీలోకి తీసుకొచ్చి సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేస్తానన్నారు. గడప గడపకు బీజేపీని తీసుకెళ్ళి రాబోయే ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తేవడానికి కృషి చేస్తానన్నా రు.

రాష్ట్ర ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలి

- సీపీఎం మండల కార్యదర్శి లాల్ అహ్మద్

బల్మూర్: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి లాల్‌అహ్మద్ అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలంటూ సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ అంజిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చి మూడు సంవత్సరాలు దాటిని ప్రభుత్వం ఇచ్చిన అనేక హామీలు అమలు చేయకుండా కల్లబొల్లి మాటలతో దాటవేస్తుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కమ్యూనిస్టులపై కన్నెర్రజేస్తే వచ్చే ఎన్నికలలో పుట్టగతులుండవన్నారు. ఈ కార్యక్రమంలో వ్యకాస మండల అధ్యక్షుడు రంగారెడ్డి, నాయకులు రఫి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐ పరీక్షా కేంద్రం తనిఖీ

అమ్రాబాద్: మండల పరిధిలోని మన్ననూర్ ఆర్ఐటీఐ పరీక్ష కేంద్రాన్ని శుక్రవారం స్క్వాడ్, తహసీల్దార్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మాస్‌కాపీయింగ్‌కు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. ఇన్విజిలేటర్లు అక్రమాలకు పాల్పడితే వేటు తప్పదని హెచ్చరించారు.

నీళ్లున్నా.. నిరుపయోజనం

- మరమ్మతుకు నోచుకోని బోరుమోటార్
- నాలుగు నెలలుగా తాగునీటికి ఇక్కట్లు


నిరుపయోగంగా ఉన్న బోరు మోటర్

అచ్చంపేట అర్బన్: బోరులో పుష్కలంగా నీరున్నా నిష్ప్రయోజనంగా ఉందని పట్టణంలోని ఇంద్రనగర్ కాలనీ వాసులు వాపోతున్నారు. కాలనీలో ఏడాదిక్రితం వేసిన బోరు మోటార్ నాలుగు నెలలక్రితం మరమ్మతుకు నోచుకోవడంతో అప్పట్టి నుంచి తాగునీటి కోసం తీవ్ర ఇక్కట్లు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బోరులో నీళ్ల పుశ్కలంగా ఉన్నా మోటార్ బాగు చేయక పోవడంతో తాగునీటి సమస్య నెలకొందని వారు వాపోతున్నారు. కాలనీలో దాదాపు 45 కుటుంబాలు ఈ బోరునీరే దిక్కని అలాంటిది తాగునీటి సమస్య నెలకొన్నా నగరపంచాయతీ అధికారులు కానీ, వార్డు కౌన్సిలర్ కానీ పట్టించుకోవడం లేదని వారు ఆరోపిస్తున్నారు. బోరు మోటారును మరమ్మతు చేయించాలని కౌన్సిలర్‌కు నాలుగు నెలలుగా విన్నవిస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. ప్రతి రోజు తాగునీళ్ల కొనలేక ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పట్టికైనా సంబంధిత అధికారులు స్పందించి బోరుమోటారును మరమ్మతు చేయించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

బోరుమోటార్ మరమ్మతు చేయండి



బోరులో నీళ్ళున్నా మోటారు చెడిపోవడంతో దాదాపు 40 కుటుంబాలకు తాగునీటికి ఇబ్బంది పడుతున్నాం. నీళ్ళు రాక 4 నెలలు అవుతున్నా పట్టించుకోవడం లేదు. బోరు మోటారు మరమ్మతు చేయిస్తే తాగునీటికి ఇబ్బంది లేకుండా ఉంటుంది.

- కొమ్ము రజిత, కాలనీవాసి

నీళ్లు కొంటున్నాం



మోటారు చెడిపోవడంతో బిందెకు రూ. 5 చెల్లించి తాగునీళ్ల కొంటున్నాం. అప్పట్లో నీటి కొరత ఉండడంతో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేవారు. దాదాపు 4 నెలల నుంచి నీళ్లు రావడం లేదు. కౌన్సిలర్‌ను అడిగితే కమిషనర్‌కు ఫిర్యాదు చేయమంటున్నారు.

-జంగమ్మ, ఇంద్రనగర్ కాలనీ

సినిమా గైడ్



శ్రీసత్యలక్ష్మి: ఫిదా
శ్రీసాయిరాం: గౌతమ్‌నంద

గ్యాస్ సమాచారం

శ్రీ లక్ష్మీప్రసన్న గ్యాస్ ఏజెన్సీ
భారత్ గ్యాస్ అచ్చంపేట.
ఫోన్ : 9441783722
4వ తేదిన బుక్ చేసుకున్న వారికి 5న సిలిండర్లు పంపిణీ చేస్తారు.

ఇంటర్వ్యూ

అందరి సహకారంతోనే అభివృద్ధి సాధ్యం

- గోదల్ సర్పంచ్ మాణిక్‌బాబు



బల్మూర్: రాజకీయాలక తీతంగా గ్రామస్థులందరూ సహకరిస్తేనే గ్రామాభివృద్ధి సాధ్యమని గోదల్ సర్పంచ్ మాణిక్ బాబు ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

గ్రామంలో మరుగుదొడ్లు పూర్తి స్థాయిలో నిర్మించుకున్నారా.. ?

మరుగుదొడ్ల నిర్మాణానికి గ్రామ ప్రజలు ముందుకు వస్తున్నారు. కాని మరుగుదొడ్ల బిల్లులు చెల్లించడంలో అధికారులు జాప్యం చేస్తున్నారు.

గ్రామంలో తాగునీటి సమస్య ఎలా ఉంది ?

తాగునీటి సమస్య పరిష్కారం కోసం మినీ ట్యాంకులను నిర్మిస్తున్నాం. అదేవిధంగా ఇంటింటికి నల్లా కనెక్షన్ ఇచ్చి నీటి సమస్య తీర్చేందుకు కృషి చేస్తున్నాం.

గ్రామంలోని అన్ని కాలనీల్లో సీసీ రోడ్లు నిర్మించారా.. ?

గ్రామంలోని కాలనీలలో ఎన్ఆర్ఈజీఎస్ కింద సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాం. గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం సహాయం అందిందని, రాష్ట్ర ప్రభుత్వం నిధులిస్తే గ్రామాభివృద్ధి జరుగుతుంది.

పరిశుధ్య నిర్మూలన కోసం ఏలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

గ్రామ పంచాయతీకి పారిశుధ్యం నిధులు అరకొరగా వచ్చాయి. అయినా వాటితో పారిశుధ్య పనులు చేపడుతున్నాం.

భక్తి శ్రద్ధలతో వరలక్ష్మి పూజలు

ఆలయాల్లో మహిళల సామూహిక వ్రతాలు


భక్త మార్కండేయాలయంలో వ్రతం చేస్తున్న మహిళలు


కన్యకా పరమేశ్వరీ ఆలయంలో సామూహిక వ్రతాలు


పూజలు చేయిస్తున్న పురోహితుడు

అచ్చంపేట: శ్రావణ మాసం రెండవ శుక్రవారాన్ని పురష్కరించుకొని నియోజకవర్గంలోని వివిధ ఆలయాల్లో శుక్రవారం భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీదేవి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఆలయాలలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. అచ్చంపేట పట్టణంలోని సరస్వతి శిశు మందిర్ సుధాకరయ్య ఆధ్వర్యంలో వ్రతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాల్‌నారాయణ వరలక్ష్మీ వ్రతం ఆచరించడం వల్ల కలిగే పుణ్య ఫలాలను వివరించారు. భక్త మార్కండేయాలయంలో అధ్యక్షుడు కోట దశరథం, ఏలె కృష్ణయ్య, కోట కిషోర్ ఆధ్వర్యంలో పద్మశాలీ మహిళలు వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. కన్యకా పరమేశ్వరీ ఆలయంలో దాదాపు 200 మంది మహిళలు సమూహిక వ్రతాలు నిర్వహించారు.

ఉప్పునుంతల: మండల కేంద్రంలోని కేదారేశ్వరీ ఆలయంలో మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తి శ్రద్ధలతో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు.

అమ్రాబాద్: మండలంలోని వివిధ దేవాలయాల్లో మహిళలు సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. అనంతరం ముత్తైదువలకు వాయినాలు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో వెంకటేశ్వరాలయం అధ్యక్షుడు నాగరాజు, వేణుగోపాల స్వామి ఆలయం చైర్మన్ శంకర్‌జీ, భక్తులు పాల్గొన్నారు.

పాత్రికేయుల నిరసన


ఆర్డీఓకు వినతి పత్రమిస్తున్న పాత్రికేయులు

అచ్చంపేట: రాష్ట్ర రాజధానిలో కవరేజ్ కోసం వెళ్ళిన మీడియా ప్రతినిధులపై పోలీసులు చేయి చేసుకోవడాన్ని నిరసిస్తూ శుక్రవారం అచ్చంపేట నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చందునాయక్ ఆధ్వర్యంలో ఆర్డీఓ అమరేందర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు మహిళా జర్నలిస్టు అనికూడా చూడకుండా నెట్టివేయడం ఎంత వరకు సమంజసమన్నారు. పోలీసులు మీడియాపై తమ వైఖరిని మార్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి ప్రకాష్, రాజు, బాలీశ్వర్, సాయిబాబు, బాల్‌రాజు, నాగేశ్వర్‌రావు, జహంగీర్, సుధాకర్, రామలింగయ్య, శ్రీనివాస్‌గౌడ్, చంద్రమౌళి, థాహెర్, ప్రభాకర్, శివ పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్ కోశాధికారికి ఘన సన్మానం

అచ్చంపేట అర్బన్: నియోజకవర్గ ప్రెస్‌క్లబ్ కోషాధికారిగా ఎన్నికైన ఆకుల రాజు, ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన శివతేజను శుక్రవారం పట్టణంలోని ముదిరాజ్ కార్యాలయంలో ఆసంఘం జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్ తాలూక గౌరవ అధ్యక్షులు రంగదాసు, ప్రదాన కార్యదర్షి గౌరీశంకర్, ఉద్యోగసంఘం తాలూక అధ్యక్షుడు సతీష్ తదితరులు ఘనంగా సత్కరించారు.

టీఎస్‌సీపీఎస్ఈఏ డివిజన్ కమిటీ ఎంపిక

అచ్చంపేట: టీఎస్‌సీపీఎస్ఈఏ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక టీఎన్‌జీఓ భవనంలో డివిజన్ కమిటీ ఎంపిక నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు బృంగి కృష్ణ ప్రసాద్ సమక్షంలో జరిగిన ఎంపికలో డివిజన్ అధ్యక్షుడిగా జైపాల్, ప్రధాన కార్యదర్శిగా మారెడు కుమార్, కోశాధికారిగా ఎం. విజయ్‌కుమార్‌లను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు.

మొక్కల పంపిణీ

పదర: మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఆవరణలో హరితహారం కార్యక్రమంలో భాగంగా హెడ్‌కానిస్టేబుల్ అంజన్‌రావు, ప్రజాప్రతినిధులు ముత్యాలు, ఏఆర్ యాదవ్, రాజు, విష్ణు మొక్కలను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరు మొక్కలను నాటి సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, అజయ్, రాకేష్ తదితరులు ఉన్నారు.

ఉప్పునుంతల: మండల పరిధిలోని పెద్దాపూర్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం మన పోలీస్ మల్లేష్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ లింగం, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 5, 8



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారుల విషయాలపై దృష్టి సారిస్తారు. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పిల్లల విజయం ఆనందం కలిగిస్తుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ సభ్యులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. చర్చలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. విద్యార్థులకు శుభప్రదం. ఇంట్లో ఆహ్లాదకర వాతావరణం నెలకొంటుంది. సంకల్పం నెరవేరుతుంది.



మిథునరాశి:(మే21-జూన్21): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. మ్యూచువల్ ఫండ్స్, బీమా వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఆర్థిక విషయాల్లో సోదరీ, సోదరుల సహకారం లభిస్తుంది.



కర్కాటకరాశి:(జూన్22-జూలై23): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక విషయాల్లో భాగస్వామి సహకారం అందుకుంటారు. జన సంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.



సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): వ్యవసాయ, పరిశ్రమల రంగాల వారు కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. కొత్త పనుల ప్రారంభానికి అనుకూలం. కొత్తగా ఆలోచించి వృత్తి, వ్యాపారాల్లో వికాసం సాధిస్తారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): దూరంలోఉన్న ప్రియతముల నుంచి సంతోషకరమైన సమాచారం అందుకుంటారు. ఉన్నత విద్యకు అవసరమైన నిధులు సమకూరుతాయి. రాజకీయ, సినీ రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. ప్రియతముల ప్రవర్తనలో మార్పు గమనిస్తారు. రియల్ ఎస్టేట్, గృహ నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. విద్యార్థులకు లక్ష్య సాధనలో పెద్దల సహకారం లభిస్తుంది. స్టేషనరీ, ఏజెన్సీ, రవాణా రంగాల వారికి శుభప్రదం. సోదరీ, సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆదాయం పెంపొందించుకునేందుకు కొత్త వ్యూహాలు ఆలోచిస్తారు. సంకల్పం నెరవేరుతుంది. పెట్టుబడులు, పొదుపు పథకాల గురించి సమాచారం సేకరిస్తారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం.



మకరరాశి: (డిసెంబర్22-జనవరి21): పెట్టుబడుల గురించి ఆరా తీస్తారు. బీమా, పింఛనX , మ్యూచ్యువల్ ఫండ్స్ వ్యవహారాలకు అనుకూలం. సంస్మరణల్లో పాల్గొంటారు. ఇన్‌స్టాల్ మెంట్స్‌పై వస్తువులు కొనుగోలు చేస్తారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. బంధుమిత్రులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. జన సంబంధాలు విస్తరిస్తాయి. శ్రీవారు, శ్రీమతి అంతరంగం తెలుసుకుని మసలుకుంటారు.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక విషయాల్లో సహోద్యోగుల సహకారం అందుకుంటారు. బంధుమిత్రులతో విందు, వినోదాల్లో పాల్గొంటారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, సహకార సంఘాల వారు లక్ష్యాలు సాధిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఏసీటీఓ ఇంటిపై ఏసీబీ దాడులు

- ఆదాయానికి మించి ఆస్తులున్నట్లుగా నమోదైన కేసు
- ఏసీబీ డీఎస్పీ ప్రభాకర్ నేతృత్వంలో ఏసీటీఓ, బంధువుల ఇళ్లల్లో ఏకకాలంలో దాడులు



తిమ్మాజిపేట మండలం మారెపల్లిలో సురేందర్‌గౌడ్ ఇంట్లో వివరాలు సేకరిస్తున్న ఏసీబీ అధికారులు



జడ్చర్లలో ఏసీటీఓ సురేందర్‌గౌడ్‌తో విచారణ నిర్వహిస్తున్న ఏసీబీ డీఎస్పీ ప్రభాకర్

జడ్చర్ల /(ఆంధ్రజ్యోతి)నాగర్‌కర్నూల్: ఏసీటీఓ బత్తిని సురేందర్‌గౌడ్ ఇంట్లో ఏసీబీ అధికారులు దాడులు చేశారు. ఆదాయానికి మించి ఆస్తు లున్నట్లుగా కేసు నమోదు చేసి, ఏసీబీ డీఎస్పీ ప్రభాకర్ నేతృత్వంలో శుక్రవారం జడ్చర్లలో దాడులు నిర్వహించారు. ఏసీటీఓ ఇంటితోపాటు ఆయన బంధువుల ఇళ్లల్లో 8 బృందాలుగా ఏసీబీ అధికారులు ఉదయం 6గంటల ప్రాంతంలో ఏకకాలంలో దాడిచేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ ప్రభాకర్ విలేకరులతో మాట్లాడుతూ సురేందర్‌గౌడ్ వాణిజ్యపన్నులశాఖ కార్యాలయంలో 1986లో నిజామాబాద్ జిల్లాలో అటెండర్‌గా చేరి పదోన్నతిపై నాగర్‌కర్నూల్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా, మహబూబ్‌నగర్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా, ప్రస్తుతం జడ్చర్లలో ఏసీటీఓగా విధులు నిర్వహిస్తున్నారన్నారు.. ఆదాయానికి మించి ఆస్తులున్నట్లుగా స్పష్టమైన సమాచారం మేరకు, విచారణ చేపట్టి, కేసు నమోదు చేశామని పేర్కొన్నారు. జడ్చర్లలో ఏసీటీఓ నివాసం ఉంటున్న ఇంటితోపాటు నూతనంగా నిర్మించిన ఇల్లు, మహబూబ్‌నగర్‌లో కుమార్తె, అల్లుడు నివాసం ఉంటున్న ఇంట్లో, మండలంలోని చెర్లపల్లిలో, నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలం మారేపల్లిలో, నాగర్‌కర్నూల్ పట్టణంలోని వియ్యంకుడి ఇంట్లో, నల్గొండ జిల్లా మోతెలో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న శ్రీకాంత్‌గౌడ్ ఇంట్లో, జడ్చర్లలోని సీటీఓ కార్యాలయంలో దాడులు నిర్వహించినట్లు వివరించారు. ఈ దాడుల్లో జడ్చర్లలో ఏసీటీఓ సురేందర్‌గౌడ్‌తోపాటు ఆయన భార్య ఇందిర, కుమారుడు శ్రీకాంత్‌గౌడ్, కుమార్తెలకు సంబంధించిన 2 మూడంతస్తుల భవనాలు, 7ఓపెన్‌ప్లాట్లు, 40ఎకరాల వ్యవసాయభూమి, వివిధబ్యాంకుల్లో 8లక్షల,20వేల బ్యాలెన్స్, దాదాపు 6లక్షలపైచిలుకు ఇన్సూరెన్స్ ప్రీమియం, రెండు కార్లు, 1300 గ్రాముల వెండి వస్తువులు, 57తులాల బంగారు ఆభరణాలున్నట్లు గుర్తించామన్నారు. 57తులాల బంగారు ఆభరణాల్లో 27తులాల ఆభరణాలు కోడలికి సంబంధించినవి ఉన్నాయని, ఏసీటీఓకు సంబంధించి 30తులాల బంగారు ఆభరణాలను మాత్రమే లెక్కలోకి తీసుకుంటున్నట్లు వివరించారు. ప్రస్తుతం గుర్తించిన వాటి వివరాలతో పాటు ఇంకా విచారణ సాగిస్తున్నామన్నారు. కాగా తనపై కావాలనే కొందరు కుట్రపన్ని ఇరికించారని, తన ఆస్థులకు సంబంధించిన అన్ని లెక్కలు ఉన్నాయని ఏసీటీఓ సురేందర్‌గౌడ్ విలేకరులకు తెలిపారు. ఈ దాడుల్లో ఏసీబీ డీఎస్పీ రవికుమార్, ఇన్‌స్పెక్టర్‌లు రమేశ్ రెడ్డి, మంజుల, వెంకటేశ్, సుదర్శన్‌తోపాటు అధికారులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్‌లోని నల్లవెల్లిరోడ్డు నాగర్‌కర్నూల్ మోడల్ స్కూల్ సమీపంలో నివసిస్తున్న సురేందర్ గౌడ్ వియ్యంకుడు రామనX గౌడ్ ఇంటిలో ఏసీబీ ఇనX స్పెక్టర్ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో సోదాలు నిర్వహించారు. రామనX గౌడ్ ఇంటిలో లభ్యమైన డాక్యుమెంట్లను పరిశీలించారు. మారెపల్లిలో సురేందర్‌గౌడ్ సన్నిహితుడు చంద్రశేఖర్ అనే వ్యక్తి ఇంట్లో కూడా తనిఖీలు కొనసాగాయి. ఏసీబీ అధికారులు దాదాపు కోటి రూపాయల ఆస్తులను గుర్తించినట్లు సమాచారం. ఇంకా వివిధ ఆస్తులకు సంబంధించి డాక్యుమెంట్ల పరిశీలన జరుగుతున్నందున అధికారులు పూర్తి స్థాయి సమాచారాన్ని ఇవ్వడానికి నిరాకరించారు.

పీఆర్ ఈఈ ఇంట్లో ఏసీబీ సోదాలు

మహబూబ్‌నగర్ క్రైం: పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పంచాయతీరాజ్ ఈఈ మురళీధర్‌గౌడ్ ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. పద్మావతి కాలనీలోని ఈఈ ఇంట్లో శుక్రవారం హైదరాబాద్‌కు చెందిన ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారన్న కారణంగా జడ్చర్లలోని ఏసీటీఓ బత్తిని సురేందర్‌గౌడ్ ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు చేశారు. అందులో భాగంగానే ఆయన అల్లుడైన మురళీధర్‌గౌడ్ ఇంట్లో సోదాలు చేశారు. ఈ సోదాలో సురేందర్‌గౌడ్ ఆస్తులకు సంబంధించినవి ఏమీ దొరకలేదని, అకౌంట్ నెంబర్లు స్వాధీనం చేసుకుని సమగ్ర విచారణ జరిపిస్తామన్నారు.

వేధింపులు భరించలేం..!

మహబూబ్‌నగర్ : ఆ అధికారి వేధింపులు భరించలేకపోతున్నాం.. ఫైల్ కదలాలంటే గంటల తరబడి నిలబడాల్సి వస్తోంది.. చులకనగా మాట్లాడతారు.. మహిళలు అని కూడా చూడకుండా ఇష్టానుసారంగా మాట్లాడతారు.. ఆ అధికారిని కలవడానికి వచ్చిన ఆయన బంధువులు, స్నేహితుల ముందే మహిళా ఉద్యోగులను చులకనగా మాట్లాడతారు.. వారిని రిసీవ్ చేసుకోకుండా ఎక్కువసేపు నిలబెట్టడం వంటి చర్యలు ఎదురవుతున్నాయి... మహిళల ముందు ద్వంద్వార్థాల మాటలతో విసుగు చెందిన ఆ ఉద్యోగులంతా మూకుమ్మడిగా జిల్లా అధికారికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు... అందరి ఫిర్యాదులు తీసుకున్న ఆ అధికారి వ్యక్తిగతంగా దర్యాప్తు చేస్తున్నారు... దీనిపై ఉన్నతాధికారులకు నేడోరేపో నివేదిక సమర్పించనున్నారు...

అది జిల్లా పోలీసు కార్యాలయం.. పోలీస్‌బాస్ అక్కడే కొలువుదీరతారు.. ఇక్కడి నుంచి అన్ని స్థాయిల పోలీసు అధికారులకు ఆదేశాలు వెళతాయి... అలాంటి కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు ఓ అదికారి నుంచి వేధింపులు, ఛీత్కారాలు ఎదుర్కొంటున్నారు... జిల్లా అంతటా ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేయాలని, ఫిర్యాదులు ఇచ్చేందుకు వచ్చే వారిని మర్యాదగా రిసీవ్ చేసుకొని కూర్చోబెట్టి, మంచినీరు ఇవ్వాలని చెబుతున్న అధికారులు సొంత కార్యాలయంలో పనిచేసే సిబ్బందికే ఇబ్బందులు తప్పని పరిస్థితులు నెలకొనడంతో తలలు పట్టుకోవాల్సి వస్తోంది.

జిల్లా పోలీసు కార్యాలయంలోని పరిపాలనా విభాగంలో పనిచేసే ఓ అధికారి తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని రెండ్రోజుల క్రితం జిల్లా ఎస్పీ రెమా రాజేశ్వరికి అక్కడ పనిచేసే ఉద్యోగులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులలో ఉన్న తీవ్రతను గుర్తించిన ఆమె అక్కడ పనిచేసే 22 మంది ఉద్యోగులతో లిఖితపూర్వకంగా ఫిర్యాదులు తీసుకున్నారు. ఇందులో ఆరుగురు మహిళలు కూడా ఉన్నారు.. దాదాపు అందరూ ఆ అధికారికి వ్యతిరేకంగానే ఫిర్యాదులు చేసినట్లు తెలుస్తోంది.. ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ ఒకట్రెండు రోజుల్లో డీజీపీకి నివేదిక ఇచ్చే అవకాశాలున్నాయి.. ఆయనపై గతంలోనూ ఫిర్యాదులు రాగా 15 రోజుల క్రితం పద్ధతి మార్చుకోవాలని ఎస్పీ మెమో జారీ చేశారు. డీపీఓ కార్యాలయంలో మూడ్రోజులుగా ఇదే విషయం హాట్‌టాపిక్‌గా మారింది..

- షాద్‌నగర్‌కు చెందిన ఓ కానిస్టేబుల్ జీపీఎఫ్ కోసం దరఖాస్తు చేసుకోగా అతని పట్ల దురుసుగా వ్యవహరించడంతో ఆ కానిస్టేబుల్ ఎస్పీని కలిసి తన బాధను వ్యక్తపరిచాడు. మహిళా ఉద్యోగులు సంతకాల కోసం వెళితే సంతకాలు చేయకుండా ఒకటికి నాలుగుసార్లు తిప్పుకోవడం, వారిని గంటల తరబడి నిలబెట్టుకోవడంతో ఇక్కడ పనిచేయలేమని ఉన్నతాధికారికి చేసిన ఫిర్యాదులో గోడెళ్ళబోసుకున్నట్లు తెలుస్తోంది. మెడికల్ బిల్లులకు సంబంధించిన ఫైళ్లు టేబుల్‌పైకి వెళితే నేరుగా మెడికల్ బిల్లులు పెట్టుకున్న వ్యక్తికి ఫోనX చేసి సెటిల్ చేసుకోవడం, రిటైర్డ్ అయిన ఉద్యోగులు తమకు రావలసిన ప్రయోజనాలకు సంబంధించి ఫైల్‌పై సంతకాలకు వెళితే వారిని ఇతర ప్రయోజనాలు ఆశించి సంతకాలు చేయకుండా తిప్పుకోవడం వంటి వేధింపులకు గురిచేయడంతో కొద్దికాలంగా సిబ్బంది తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారు. తనకు నచ్చిన వారి ఫైల్‌ను వెంటనే పంపిస్తూ, నచ్చని వారి ఫైళ్లను పెండింగ్‌లో పెడతారు. సిబ్బందితో పాటు హోంగార్డ్‌లను అరె, తొరే అంటూ మర్యాద లేకుండా మాట్లాతారని సిబ్బంది వాపోతున్నారు. తనకు వెహికల్ అలాట్ లేకున్నా వెహికల్ కోసం సంబంధిత సెక్షనX అధికారులపై ఒత్తిడి చేస్తారు. తీరా వెహికల్ ఇచ్చాక అదిబాగా లేదంటూ సతాయిస్తుంటారు.. ఇలా పలువురు చేసిన ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ మరో మారు వ్యక్తిగతంగా విచారణ చేస్తున్నారు. సమగ్ర నివేదికను తయారు చేసిన తర్వాత ఉన్నతాధికారులకు నివేదించనున్నారు. దీనిపై ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారన్నదే తేలాల్సి ఉన్నది.

ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య



చెట్టుకు ఉరి వేసుకున్న బాలస్వామి

పెబ్బేరు: చెట్టుకు ఉరి వేసుకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన వనపర్తి జిల్లా పెబ్బేరు సంతబజార్ సమీపంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం రంగాపురం గ్రామానికి చెం దిన తెలుగు బాలస్వామి (53)అనే వ్యక్తి గురువారం రాత్రి పెబ్బేరు సంత ప్రదేశంలో టవల్‌తో చెట్టుకు ఉరివేసుకొని చనిపోయాడు. కాగా మృతుడికి ఆర్థిక ఇబ్బందులు, ఆరోగ్య సమస్యలు ఉండటం వల్ల ఆత్మహత్యకు పాల్పడినట్లు గ్రామస్థులు తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం వనపర్తి ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఓడీ రమేష్ తెలిపారు.

వివాహిత ఆత్మహత్య



ఆత్మహత్యకు పాల్పడిన పరిమళ

రాజోలి: జోగుళాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం మాన్‌దొడ్డి గ్రామంలో పరిమళ (27)అనే మహిళ శుక్రవారం తెల్లవారు జామున ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసుల కథనం ప్రకారం.. ఆమె భర్త వెంకట్రాముడు, అతని బంధువుల వేధింపులు తట్టుకోలేక ఇంట్లోనే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు వారి దర్యాప్తులో తేలింది. తన భర్తతో పాటు మరో ఆరుగురు బంధువులపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈమెకు ఒక బిడ్డ, ఒక కొడుకు ఉన్నారు.

పాము కాటుతో మహిళ మృతి

దామరగిద్ద: పాము కాటుతో మహిళ మృతి చెందిన సంఘటన మహబూబ్‌నగర్ జిల్లా దామరగిద్ద మండలం ఉడ్మల్‌గిద్ద గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. ఉడ్మల్‌గిద్దకు చెందిన రాములు భార్య సరిత(22) అనే మహిళ రోజులాగే శుక్రవారం ఇంట్లో నిద్రిస్తుండగా తెల్లవారు జామున పాము కాటు వేసింది. చికిత్స నిమిత్తం పేట ఏరియా ఆసుపత్రికి కుటుంబీకులు తరలించగా పరిస్థితి విషమించడంతో జిల్లా కేంద్రానికి తరలించారు. చికిత్స పొందుతూ సరిత మృతి చెందింది. కోయిల్‌కొండ మండలం కొండాపూర్‌కు చెందిన సరితతో ఉడ్మల్ గిద్దకు చెందిన రాములుకు రెండేళ్ల క్రితం వివాహమైంది. ఈ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

'సీఎం స్థాయి దిగజారి మాట్లాడుతున్నారు'

పెంట్లవెల్లి: ముఖ్య మంత్రి కేసీఆర్ స్థాయి దిగజారి మాట్లాడుతున్నారని సీపీఎం మండల కార్యదర్శి కురుమయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సీపీఎం కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం కమ్యూనిస్టుల చరిత్ర తెలుసుకొని మాట్లాడాలన్నారు. హామీలను అమలు చేయాలని పోరాడుతుంటే కమ్యూనిస్టులపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. నాయకులు బాలస్వామి, నాగరాజు, కురుమయ్య పాల్గొన్నారు.



వెంకటేశ్వర: గౌతంనంద
సత్యసాయి : ఫిదా

కొల్లాపూర్ సమాచారం

తహసీల్దార్	: 9000101488
వ్యవసాయాధికారి:	7288894354
ఎంపీడీఓ:	8008377455
ట్రాన్స్‌కో ఏఈ:	9440813494
పంచాయతీ కమిషనర్	9951524815
సీఐ:	9440795725
ఎస్ఐ:	9440795711

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్: 08501- 275384

మార్కెట్ ధరలు

వేరుశెనగ	: 5000
కందులు	: 5050
వరి(1010రకం)	: 1450
మొక్కజొన్న	: 1410

అందని పశువైద్యం

- రోగాలతో మూగజీవాలు విలవిల
- నాటు వైద్యాన్ని ఆశ్రయిస్తున్న రైతులు

కోడేరు: మండలంలో పశువైద్యం అందని ద్రాక్షగా మారింది. మండలంలో 90 శాతం ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. రైతులు ఆవులు, గేదెలు, గొర్రెలను పెంచుతూ పాడి పరిశ్రమతో లబ్ధి పొందుతున్నారు. మూగ జీవాలు వ్యాధుల బారిన పడితే పశు వైద్య కేంద్రాల్లో మూగజీవాలకు సరైన వైద్యం అందకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. దీంతో మూగ జీవాలకు చిన్న వ్యాధి సోకినా నాటు వైద్యాన్ని ఆశ్రయించాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. గ్రామాల్లో ఉన్న పశు వైద్య కేంద్రాల్లో సరైన సిబ్బంది లేరు. ఆసుపత్రి భవనాలు శిథిలావస్థకు చేరాయి. కొన్ని కేంద్రాల్లో చిన్న పాటి వర్షం కురిస్తే ఆసుపత్రిలో ఉన్న మందులు తడిసి ఉపయోగం లేకుండా పోతున్నాయి. మండల కేంద్రమైన కోడేరులో సొంత పశు వైద్య కేంద్రం లేకపోవడంతో పాత గ్రామ పంచాయతీ భవనంలో పశు వైద్య కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మండలంలోని నార్లయిపల్లి, రాజాపూర్ తదితర గ్రామాల్లో పశు వైద్య కేంద్రాలు శిథిలావస్థకు చేరాయి.


కోడేరు గ్రామ పంచాయతీ భవనంలో నిర్వహిస్తున్న పశువైద్య కేంద్రం

సిబ్బందిని నియమించాలి



పశు వైద్య కేంద్రాల్లో సిబ్బంది లేక ఇబ్బందులు పడుతున్నాం. పశువులకు వ్యాధి వస్తే వైద్య కేంద్రానికి తెస్తే వైద్యులేరని చెప్పుతున్నారు. వెంటనే నియమించాలి.

- లింగయ్య

ఆస్పత్రిని ఏర్పాటు చేయాలి



మండల కేంద్రంలో పశు వైద్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. రెగ్యులర్ డాక్టర్ లేకపోవడంతో మూగ జీవులకు జబ్బు చేస్తే ప్రైవేట్ పశు వైద్య శాలలకు వెళ్తున్నాం.

- వెంకటయ్య, కోడేరు

మృత్యువాత పడుతున్నాయి



రాజాపూర్‌లో రెగ్యులర్ పశువైద్యాధికారి లేకపోవడంతో పశువులు, గొర్రెలు జబ్బుబారినపడి మృత్యువాత పడుతున్నాయి. అధికారులు డాక్టర్‌ను నియమించాలి.

- లక్ష్మయ్య, రాజాపూర్

కొనసాగుతున్న ఎస్పీఎం కార్మికుల సమ్మె

కొల్లాపూర్ రూరల్: విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతు కార్మికులను రెగ్యులర్ చేయాలని కోరుతూ ఎస్పీఎం కార్మికులు చేస్తున్న సమ్మె శుక్రవారం కూడా కొనసాగింది. ఈ సందర్భంగా ఎస్పీఎం నాయకుడు రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం ఎస్పీఎం కార్మికులను కూడా రెగ్యులర్ చేయాలన్నారు. 20 ఏండ్లకు పైబడి రెగ్యులర్ అవుతామనే ఆశతో పనిచేస్తున్నామనిపేర్కొన్నారు. ప్రభుత్వం తమపై కనికరం చూపి వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నుంచి సరైన హామీ వచ్చే వరకు సమ్మెను కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో బాలరాజు, శివకుమార్, కురుమయ్య, వజీద్, అఖిల్, మహేష్, పాషా, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకాన్ని చేపట్టాలి

పెంట్లవెల్లి: మండల పరిధిలోని సింగవరం గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకునేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. నాటిన మొక్కలకు కంచె ఏర్పాటు చేయాలని సూచించారు. మొక్కలతోనే మంచి వాతావరణం ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో పోలీసులు శ్రీనివాసులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఘనంగా వరలక్ష్మి పూజ

కోడేరు: మండల కేంద్రమైన కోడేరుతోపాటు జనుంపల్లి, తీగలపల్లి, కొండ్రావుపల్లి, ఎత్తం తదితర గ్రామాల్లో శ్రావణ శుక్రవారం సందర్భంగా మహిళలు ఆయా ఆలయాల్లో వరలక్ష్మి వ్రతం చేశారు. అధికసంఖ్యలో ఆలయాల్లో పూజలు చేయడంతో కిట కిటలాడాయి. మహిళలు పూజలు నిర్వహించడం ద్వారా కోరిన కోరికలు తీరుతాయని శివాలయం అర్చకుడు శివయ్య తెలిపారు.

కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ రిలే దీక్షలు

కోడేరు: వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్‌చేస్తూ కోడేరు బస్టాండ్‌లో నిర్వహిస్తున్న రిలే దీక్షలు 12వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకుడు మిద్దె కృష్ణయ్య, అధికార ప్రతినిధి కురుమయ్యలు మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి ఎస్సీ వర్గీకరణను అమలు చేసేవిధంగా చూడాలన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తాం అని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు దేవేందర్, చాన్న బాలస్వామి, రాజు, రామకృష్ణ, మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

గౌడ సంఘం మండలాధ్యక్షుడిగా వెంకటస్వామి


వెంకటస్వామి గౌడ్‌ను సన్మానిస్తున్న సంఘం నాయకులు

కొల్లాపూర్ రూరల్: మండల గౌడ సంఘం నూతన అధ్యక్షుడిగా కొల్లాపూర్ పట్టణానికి చెందిన వెంకటస్వామిగౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం కొల్లాపూర్ పట్టణంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహ ఆవరణలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌గౌడ్ ముఖ్య అతిథిగా కొల్లాపూర్ గౌడ కులస్తుల మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గౌడ కులస్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గౌడ కులస్తులు ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగేందుకు అవకాశాలు కల్పించాలని వారు కోరారు. ప్రభుత్వం ఈతచెట్లను పెంచేందుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం గౌడ కులస్తులకు పెడరేషన్ ద్వారా లోన్ సౌకర్యం కల్పించాలని, 50 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి నెలకు మూడు వేల పింఛన్ సౌకర్యం కల్పించాలని కోరారు. వెంకటస్వామిగౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తుల సమస్యల పరిష్కారం కోసం పని చేస్తానన్నారు. పెద్దకొత్తపల్లి మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో వెంకటస్వామిగౌడ్‌ను ఘనంగా సన్మానించారు. గోవింద్‌గౌడ్, శేఖర్‌గౌడ్, సత్యనారాయణ గౌడ్, సోమన్ గౌడ్, పుల్లయ్య గౌడ్, శ్రీరాం గౌడ్ పాల్గొన్నారు.

డీలర్ బందని రాజయ్య మృతి


రాజయ్య (ఫైల్)

కుడికిళ్ల(కొల్లాపూర్ రూరల్): మండల పరిధిలోని కుడికిళ్ల గ్రామం లో రేషన్ డీలర్ రాజయ్య శుక్రవారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందారు. రాజయ్య గత కొంత కాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధ పడేవాడు. శుక్రవారం పరిస్థితి విషమించడంతో మృతిచెందినట్లు రాజయ్య కుమారుడు మురళి తెలిపారు. రాజయ్య మృతి పట్ల కొల్లాపూర్ మండల డీలర్లు, అధికారులు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

నాణ్యమైన విద్యనందించాలి

- కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేసిన మైనింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్
- మెనూ ప్రకారం భోజనం పెట్టాలని సూచన

పెద్దకొత్తపల్లి: కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని మైనింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అమరేందర్ రావు అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను ఆయన పరిశీలన చేశారు. అనంతరం మైనింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ అమరేందర్ రావు మాట్లాడుతూ చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సిబ్బందికి సూచించారు. అలాగే మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట అధికారులు వేణుగోపాల్, తహసీల్దార్ బి.అశోక్ తదితరులు ఉన్నారు.

కొల్లాపూర్‌లో సామూహిక వరలక్ష్మి వ్రతం

కొల్లాపూర్ రూరల్: అమ్మవారి కరుణ కోసం మహిళలు సామూహిక వరలక్ష్మి వ్రతం నిర్వహించారు. శ్రావణ శుక్రవారం కొల్లాపూర్ మాధవ స్వామి ఆలయంలో మహిళలు సామూహిక వ్రతం నిర్వహించారు. అమ్మవారి ప్రతిమను అలకరించి పురోహితులు వరలక్ష్మి వ్రత జపం పాటించగా మహిళ భక్తులు పళ్లెంలో పచ్చని కొబ్బరి కాయ పెట్టి పసుపు కుంకుమలతో పాటు పూలతో అలకంకారం చేశారు. అనంతరం కొబ్బరి కాయకు మంగళ సూత్రాలు పెట్టి వాటిపై పసుపు కుంకుమ, పూలు చల్లుతూ అమ్మవారి మంత్ర జపంను పాటించారు. వరలక్ష్మి వ్రతం చేయడం మూలంగా మాంగళ్య బంధం గట్టి పడటమే కాక అమ్మ వారి చల్లని చూపు ఆ కుటుంబాలపై ఉంటుందని ఆలయ పూజారి వివరించారు.

చెట్లే జీవనాధారం

పెద్దకొత్తపల్లి: సామాజంలో మనవ మనుగడకు చెట్లే జీవనాధారం అని యంపిపి వెంకటేశ్వరావు, ఎస్ఐ వెంకటరమణ అన్నారు. శుక్రవారం హరితహారంలో భాగంగా మండల పరిధిలోని చంద్రకల్ గ్రామంలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటి పెద్ద చేస్తే అవి మనను కాపాడుతాయన్నారు. చెట్లు వాతావరణ కాలుష్యంను నివారిస్తాయన్నారు. చెట్లను పెంచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మంజుల, పోలీసు సిబ్బంది చాంద్ బాషా, ఉశన్న, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక

పెద్దకొత్తపల్లి: టీఎస్ యూటీఎఫ్ మండల నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల గౌరవ అధ్యక్షులుగా బోషన్న, లక్ష్మన్ నాయక్, అధ్యక్షుడిగా చంద్రశేఖర్, ఉపాధ్యాక్షులుగా వెంకటయ్య, సురేందర్, రాజు, ప్రధాన కార్యదర్శిగా నారాయణ, కార్యదర్శులుగా లక్ష్మయ్య, పెద్దపుల్లయ్య, సుదర్శన్ , సింగోటి, మహిళా కార్యదర్శిగా జ్యోతి, కోశాధికారిగా గువ్వల అంజలయ్యలతో పాటు 25 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

చెరువు పూడికతో లాభాలు

పెంట్లవెల్లి: చెరువుల పూడికవల్ల అనేక ప్రయోజనాలున్నాయని ఎంపీపీ నిరంజన్ రావు, జడ్పీటీసీ హన్మంత్ నాయక్‌లు అన్నారు. శుక్రవారం స్థానిక ఊర చెరువు పనులను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం చెరువుల్లో పూడిక తీయడంతో ఏడాదికి రెండు పంటలను పండించుకునేందుకు రైతులకు అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎడి.ఎక్బాల్, మంత్రి జూపల్లి వ్యక్తిగత కార్యదర్శి రామరావు, సింగిల్ విండో చైర్మన్ రఘుపతిరావు, సర్పంచ్ కోట్ల సురేంద ర్, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజేష్, వైస్ ఎంపీపీ బత్తిని రాధ, ఎంపీటీసీ మహేశ్వరమ్మ, రామపురం సర్పంచ్ బాలరాజు, బత్తిని రాజు, ఎర్ర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులతో చెలగాటం

కొల్లాపూర్: తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంత్రి కేసీఆర్ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేతూరి ధర్మతేజ అన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడితే అందరికీ ఉద్యోగ అవకాశాలు వస్తాయనే ఆశలతో ప్రాణ త్యాగాలు చేసి తెలంగాణ సాధించుకుంటే మూడేళ్ల గడుస్తున్నా ఇప్పటి వరకు ఉద్యోగ అవకాశాలు లభించక నిరుద్యోగులు మనోవేదనకు గురివుతున్నారన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.సమావేశంలో ఏఐఎస్ఎఫ్ తాలుకా కార్యదర్శి సతీష్‌కుమార్, జిల్లా నాయకులు శ్రీనివాసులు, మహేష్, శేఖర్, రామకృష్ణ, రాము తదితరులు పాల్గొన్నారు.

సద్దుమనిగిన చేపల చెరువు వివాదం


ఇరు గ్రామాల ప్రజలతో మాట్లాడుతున్న తహసీల్దార్, ఎస్ఐ

పెంట్లవెల్లి: చేపల చెరువు స్వాధీనంపై ఇరు గ్రామాల మధ్య చెలరేగిన ఘర్షణ అధికారుల చొరవతో సద్దు మనిగింది. మండల పరిధిలోని సింగవరం వీపన గండ్ల మండలం సంపట్రావు పల్లి గ్రామాల మధ్య ఉన్న చేపల చెరువు స్వాధీనం పై శుక్రవారం గామస్థులు గొడవ పడుతుంటే సమాచారం తెలుసుకున్న ఇరు మండలాల అధికారులు సంఘటన స్థలాన్ని చేరుకొని ఇరు గ్రామస్థులతో చర్చించారు. ఇరు గ్రామాల వారు చెరువులో పట్టుకోవాలని సూచించారు. పెంట్లవెల్లి తహసీల్దార్ వెంకటరమణ త్వరలోనే సర్వే చేయించి హద్దు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. దీంతో ఇరు గ్రామాల ప్రజలు శాంతించడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు.

కస్తూర్బా పాఠశాల తనిఖీ

తిమ్మాజిపేట : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను శుక్రవారం మండల ప్రత్యేకాధికారి బైరెడ్డి సింగారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కూరగాయులు, బియ్యాన్ని పరిశీలించారు. పాఠశాల ప్రత్యేకాధికారిని విద్యార్థులకు అందిస్తున్న మొనూను, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట తహసీల్దార్ సుదర్శX రెడ్డి, పాఠశాల ప్రత్యేకాధికారి సుజాత, వీఆర్వో నారాయణ ఉన్నారు.

వరలక్ష్మి వ్రతం ఆచరిస్తే..
సిరిసంపదలు

- పురోహితుడు వావిలాల రాజశేఖర్‌శర్మ
- ఆలయాల్లో సామూహిక వ్రతాలు



కందనూలు : వరలక్ష్మి వ్రతాన్ని ఆచరించే వారి కుటుంబంలో సిరిసంపదలు, సౌభాగ్యం కల్గుతుందని పురోహితుడు వావిలాల రాజశేఖర్‌శర్మ అన్నారు. శుక్రవారం పట్టణంలోని సత్యసాయి మందిరంలో మహిళలు సామూహిక వరలక్ష్మి వ్రతాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితుడు వావిలాల రాజశేఖర్‌శర్మ భక్తులకు శ్రావణమాస విశిష్టత, వరలక్ష్మి వ్రతకల్పం ఆచరణ, పూజా విధానం వివరించారు. సోమవారం నుండి ఆదివారం వరకు ప్రతి రోజు ఆరాధన చేసే దేవతలు అర్పించే ప్రసాదాలు, వాటి ఫలితాలను పొందే విధానాన్ని ఆయన వివరించారు. సత్యసాయి సేవా సమితి కన్వీనర్ హకీం విశ్వప్రసాద్ మాట్లాడుతూ ప్రతి కుటుంబం ఇంటి ముందు తులసి మొక్కను, దేవతల ఆరాధనలకు ఇష్టమైన మొక్కలను పెంచి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ఆధ్యాత్మిక సేవల విస్తరణలో సాయి భక్తులు ముందుండాలని సూచించారు. ఈ సందర్భంగా అమమ్మవారిని సరస్వతి రూపంలో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. 90 జంటలు వ్రతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు కార్యదర్శి ఈశ్వరయ్య, సతీష్‌కుమార్, సాయిబాబు, సావిత్రి, సాయిగీత, శారద, భక్తులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని వివిధ ఆలయాల్లో మహిళలు వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు.

బిజినేపల్లి: మండలంలో ని పాలెం, వట్టెం వెంకటేశ్వర స్వామి దేవాలయాల్లో శుక్రవా రం మహిళలు ఘనంగా వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. వ్రతాన్ని ఆచరించడం వల్ల సకల పుణ్యాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. ఈ కార్యక్రమంలో ఆలయాభివృద్ధి కమిటి చైర్మX సందడి రంగారెడ్డి, మనుసాని నర్సింహాస్వామి గుప్త, చంద్రారెడ్డి, వెంకటేష్, సర్పంచX సుమలతా శ్రీనివాస్ గౌడ్, అంజనమ్మ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలలోని ఆలయాల్లో భక్తులు సామూహిక వరలక్ష్మి వ్రతాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. తెలకపల్లిలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో మహిళలు పూజారి శ్రీకాంతX ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. మండల పరిధిలోని పెద్దూరులో వరలక్ష్మి వ్రతాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.


సత్యసాయి మందిరంలో వ్రతం నిర్వహిస్తున్న మహిళలు


పాలెం వెంకటేశ్వర ఆలయంలో...


సాయిబాబా మందిరంలో...

కొనసాగుతున్న రిలే నిరహార దీక్షలు


రిలే నిరహార దీక్షలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

బిజినేపల్లి : ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బిజినేపల్లిలో చేపట్టిన రిలే నిరహార దీక్షలు శుక్రవారం 14వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మస్తాX మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఉద్యమాలు చేపట్టిన ప్రభుత్వాలు మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం చొరవ చూపి ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని కోరారు. రాజకీయ నాయకులు ఎస్సీ వర్గీకరణకు మద్దతు పలకాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తాలుకా నాయకులు దశరథం, గొర్ల వెంకటయ్య, చంద్రశేఖర్, కురుమయ్య, ఎర్ర రాములు, ఊశన్న, మురళీ, శ్రీను, లక్ష్మణ్, సాయిలు, రఘు, స్వామి, మైబు, రాము, నగేష్, అంజి, వెంకటస్వామి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం మద్దతు

నాగర్‌కర్నూల్ అర్బన్: వర్గీకరణ సాదనకోసం నిరవధిక దీక్షలు చేస్తున్న ఎమ్మార్పీస్ దీక్షలకు సీపీఎం పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతూ శుక్రవారం దీక్షా శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆపార్టీ రాష్ట్ర నాయకులు ఆర్. శ్రీను మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఎస్సీ వర్గీకరణ కోసం 23 సంవత్సరాలుగా పోరాటం చేస్తూనే ఉందని, ఉపకులాల సాధనతోనే దళితుల అభవృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. పార్లమెంటు సమావేశాలలో బిల్లు ప్రవేశపెట్టి చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ పోరాటాలకు సీపీఎం సంపూర్ణ మద్దతు తెలుపుతుందని అన్నారు. దీక్షలో కూర్చున్న వారు గూట విజయ్, శ్రీహరి, శ్రీను, బంగారయ్య, రమేష్, శేఖర్, శ్రీను తదితరులతో పాటు కార్యక్రమంలో గీత, అశోక్, ఏఐఎస్ఎఫ్ నేతలు మద్దతు తెలిపారు.

అన్ని గ్రామాలకు బస్సులు నడిపించండి

ఆర్టీసీ సీఐకి ఎస్ఎఫ్ఐ నేతల వినతి


ఆర్టీసి సీఐకి వినతి పత్రమిస్తున్న ఎస్ఎఫ్ఐ నేతలు

నాగర్‌కర్నూల్ అర్బన్ : గ్రామీణ ప్రాంత ప్రజల సౌకర్యం కోసం అన్ని గ్రామాలకు బస్సులు నడపాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్టీసి డిపో సీఐకి వినతి పత్రం అందజేశారు. గ్రామీణ ప్రాంతాలకు బస్సులు నడవకపోవడంతో విద్యార్థులు సరైన సమయానికి పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లలేకపోవడంతో విద్యాపరంగా తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. డివిజX లోని బండరాయిపాకుల, నల్లవెల్లి, వడ్డెమాX , పోతిరెడ్డిపల్లి, నేరెళ్లపల్లి గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు కాలినడకన, సైకిళ్లపై స్కూళ్లకు వెళ్లడానికి అవస్థలు పడుతున్నారని, ఆర్టీసి అధికారులు గుర్తించి విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం అన్ని గ్రామాలకు బస్సులు నడిపి సహకరించాలని వినతిలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్, మల్లేష్, కుర్మయ్య, శివ పాల్గొన్నారు.

సినిమా గైడ్



శ్రీరమణ:	ఫిదా
రామకృష్ణ :	అమీ తుమీ
రవి :	గౌతమ్‌నంద

గ్యాస్ ఏజెన్సీల ఫోన్ నంబర్లు

హెచ్‌పీ గ్యాస్	08540-226218
భారత్ గ్యాస్	08540-224446

కూరగాయల ధరలు

టమాట	48	కాకరకాయ	40
దోసకాయ	20	బీట్‌రూట్	40
వంకాయ	28	చిక్కుడు	40
క్యారెట్	64	బీర్నీస్	60
క్యాబేజీ	20	ఉల్లిగడ్డ	16
బెండకాయ	24	ఆలుగడ్డ	16
పచ్చిమిర్చి	45	క్యాప్సికం	80
బీరకాయ	24	చామగడ	60
గోరుచిక్కుడు	30	మునక్కాయలు	
కీరదోస	80	(కట్ట)	రూ.10
దొండకాయ	28	కాలిఫ్లవర్	30

బంగారు, వెండి ధరలు

బంగారం (10గ్రా):	రూ. 29,600
వెండి (కిలో):	రూ. 40,400

తాడూరు మండల అధికారుల ఫోన్ నంబర్లు

తహసీల్దార్: డి.చంద్రశేఖర్ 9000101483
ఎంపీడీఓ: టి.చంద్రశేఖర్‌రెడ్డి 8008901079
ఎంఈఓ: టి.చంద్రశేఖర్‌రెడ్డి 9440775580
ఎస్ఐ: 9440900906
ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ: పరమేశ్వర్ 7995660166
పీఆర్ఏఈ: ఉపేందర్‌రెడ్డి 8686880764
వ్యవసాయ శాఖ ఏఓ: నీతి 7288894285
రోడ్లు భవవనాల శాఖ ఏఈఈ: రాజశేఖర్ 8500037819
చిన్ననీటిపారుదల శాఖ ఏఈ: విశ్వనాథ్ 8885280858
ఏపీఓ: చంద్రసిద్దార్థ 7095505121
ఏపీఎం: ఈశ్వర్ 8790990566

సమావేశానికి హాజరుకండి

నాగర్‌కర్నూల్ అర్బన్: బీసీ సంక్షేమ సంఘం విస్తృత స్థాయి సమావేశానికి హాజరుకావాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నేతలు పిడికిళ్ల శ్రీను, కాళ్ల నిరంజనX శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి విస్తృత స్థాయి సమావేశానికి బీసీ నేతలు గ్రామస్థాయి నుండి పెద్దఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.


బుట్టలలో ఏపుగా పెరిగిన గోధుమ మొలకలు (ఫైల్)

గిరిజనం పండుగ ఇది.. తొమ్మిది రోజుల పర్వదినం ఇది.. డప్పుల మోతలు, పాటలు, నృత్యాలతో తండాలు మారుమోగే సందర్భమిది... కన్నె పిల్లల పండుగ ఇది.. పంటలను కాపాడే దేవతకు ప్రత్యేక అర్చన ఇది.. ఇదే గిరిజనులు ఉత్సాహంగా జరుపుకొనే తీజ్ పర్వదినం. ఏటా శ్రావణమాసంలో నిర్వహించుకొనే ఈ వేడుకలకు రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ప్రభుత్వ గుర్తింపు దక్కింది. యువతులతో పాటు తండాలోని వారందరూ ఉమ్మడిగా చేసుకొనే ఈ పండుగపై ప్రత్యేక కథనం...

తండాల్లో.. గిరిజనోత్సవం

- కన్నెపిల్లల కలల పండుగ తీజ్
- బంజారాల సంప్రదాయ వేడుక
- శ్రావణంలో ధూంధాంగా తొమ్మిది రోజులు
- తెలంగాణ ఆవిర్భావం తర్వాత ప్రభుత్వ గుర్తింపు

అచ్చంపేట : గిరిజనులు అత్యంత వైభవంగా జరుపుకొనే పండుగల్లో తీజ్ (మొలకల పండుగ) ప్రధానమైనది. ఎల్లమ్మ, పోచమ్మ, మైసమ్మ, మారెమ్మ దేవతలకు శ్రావణమాసంలో నిర్వహించే బోనాల ఉత్సవాల మాదిరిగానే, గిరిజనులు తీజ్ పండగను ఉత్సాహంగా జరుపుకుంటారు. మెరామ్మ, తీజ్, మత్రాల్, సీత్ల తదితర దేవాతలను పూజిస్తూ పండుగలు జరుపుకుంటారు. మెరామ్మ తండాలను రక్షిస్తే, తీజ్ దేవత పంటలను కాపాడుతుందని గిరిజనుల విశ్వాసం. సీత్ల పశు సంపదను వృద్ధి చేస్తుందని, మత్రాల్ పిల్లలకు రోగాలు రాకుండా కాపాడుతుందని వారి నమ్మకం.

తీజ్ వేడుకల్లో తొలి అంకం

ఈ వేడుకల నిర్వహణకు ముందు గిరిజనులందరూ సమావేశమవుతారు. వేడుకలకు నాయకుడిగా తండాలోని ఓ పెద్ద మనిషిని ఎన్నుకుంటారు. ఆయనతో పాటు కారోబార్, దావులను నియమించుకుంటారు. పండగ ముగిసే వరకు ఆ ముగ్గురి ఆదేశానుసారం తండా వాసులంతా నడుచుకుంటారు. ఆ తర్వాత యువతులు ప్రతి ఇంటి నుంచి బియ్యాన్ని సేకరించి తాము ఎన్నుకున్న నాయకుడికి అప్పగిస్తారు. ఆయన ఆ బియ్యాన్ని విక్రయించి వచ్చిన డబ్బుతో గోధుమలు, శనగలు కొనుగోలు చేసి తీసుకువస్తాడు.

తండాను కాపాడే దండి మేరమ్మ

దండి మేరమ్మ తండాను రక్షిస్తుందని గిరిజనుల విశ్వాసం. పందిరి వద్ద పేడతో అలికి ముగ్గు వేస్తారు. ఒక ఇత్తడి చెంబును పసుపుతో అలంకరించి, అందులో నీళ్లు పోసి ముగ్గుపై ఉంచుతారు. అందులో వేపకొమ్మలను పెడతారు. దాని ముందు వెండి కడియాలు, దండెలు వంటి ఆభరణాలను పెట్టి మేరమ్మను ప్రతిష్ఠిస్తారు. ఆమెకు నైవేద్యంగా మేకపోతును బలి ఇస్తారు. మేక శరీరంలో నుంచి ఒక ఎముక, కాలేయంను అమ్మవారికి ప్రసాదంగా సమర్పిస్తారు. తర్వాత ఆ మాంసాన్ని తండాలోని అన్ని కుటుంబాలకు పంపిణీ చేస్తారు.

పెళ్లికాని యువతులే పూజారులు

ఈ పండుగకు పెళ్లి కాని యువతులే పూజారులుగా వ్యవహరిస్తారు. బుట్టలలో పోసిన గోధుమ గింజలు మొలకెత్తి నారుగా మారే వరకు వారే పూజలు నిర్వహిస్తారు. తొమ్మిది రోజుల పాటు వారు అక్కడే ఉండి ఉపవాస దీక్ష చేస్తారు. ప్రతి రోజు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళలో తండాకు సమీపంలోని బావి నుంచి నీటిని తీసుకువచ్చి మొలకల బుట్టలకు పోస్తారు. ఆ తర్వాత పచ్చకూర, రొట్టెలు మాత్రమే తిని అక్కడే నిద్రపోతారు. పెళ్లి కాని గిరిజన యువకుడిని వారికి సహాయకుడిగా ఉంచుతారు.

8వ రోజు గన గోర్‌లకు ప్రత్యేక పూజలు

పందిరిని ఏర్పాటు చేసిన ఎనిమిదవ రోజు నాయకుడి అనుమతితో గిరిజన యువతులంతా కలిసి సమీపంలోని చెరువు వద్దకు వెళ్తారు. నల్లరేగడి మట్టిని తీసుకొని తండాలోని అనుభవజ్ఞుడి సమక్షంలో ఒక ఆడ, మగ బొమ్మలను తయారు చేయిస్తారు. ఆడ బొమ్మను గిరిజన సంప్రదాయ వస్త్రాలతో అలంకరిస్తారు. మగ బొమ్మకు మగవారి దుస్తులను వేస్తారు. ఈ బొమ్మలను గన్, గోర్ అని పిలుస్తారు. గనX అంటే మేరామ, గోర్ అంటే సేవాభాయి అని భావన.


గ్రామపెద్దలకు తీజ్ మొలకల రుమాలులో పెడుతున్న గిరిజన యువతులు

తొమ్మిదో రోజు చివరి ఘట్టం

తొమ్మిదో రోజు సాయంత్రం తీజ్ బుట్టలకు పూజలు చేస్తారు. యువతులు, మహిళలు బుట్టలను తలపై పెట్టుకొని తండా సమీపంలోని నీటి ప్రవాహం వద్దకు వెళతారు. అక్కడ తుది పూజలు నిర్వహించి ఆ బుట్టలను నీటిలో వదిలిపెడతారు. ఇంటి నుంచి తీసుకెళ్లిన పచ్చకూర, రొట్టెలను అక్కడే భుజిస్తారు. పూజారులుగా వ్యవహరించిన యువతులు ఇంటికొచ్చాక సోదరులు వారిని పీటలపై కూర్చోబెట్టి కాళ్లకు నమస్కరిస్తారు. తర్వాత తీజ్ పందిరి ఎదురుగా ఏర్పాటు చేసిన ఊయలను అందరూ కలిసి తొలగిస్తారు. దీంతో తీజ్ పండగ ముగుస్తుంది.

దుస్సరి తీగలతో బుట్టల తయారీ

నాయకుడు తెచ్చిన గోధుమలను యువతులు, మహిళలు పెద్దల సమక్షంలో పాటలు పాడుతూ, నృత్యం చేస్తూ ఒక ఇత్తడి బిందెలో పోసి నాన బెడతారు. అనంతరం పొలాల్లో దొరికే దుస్సెరి తీగలను తీసుకొచ్చి చిన్న చిన్న బుట్టలను అల్లుతారు. మరుసటి రోజు సాయంత్రం తాము తయారు చేసిన బుట్టలను తీసుకొని డప్పుల మోతల నడుమ నృత్యం చేసుకుంటూ ఊరేగింపుగా వెళ్లి పుట్టమట్టి తీసుకొస్తారు. వెళ్లే దారిలో నానబెట్టిన శనగలను యువతులు రేగు ముళ్లకు కుచ్చేందుకు యత్నిస్తారు. యువకులు వారిని అడ్డుకుంటూ ఉంటారు. ఇలా ఆట పాటల నడుమ ఊరేగింపు కొనసాగుతుంది. చివరగా పుట్టమట్టిని తెచ్చి బుట్టల్లో నింపు నానబెట్టిన గోధుమలను నాటుతారు. తండా మధ్యన ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పందిరిపై బుట్టలను ఉంచుతారు. దాని ఎదురుగా ఊయలలను ఏర్పాటు చేస్తారు.

దేవత బుట్టను దాచి పెడతారు

తీజ్ పందిరిపై ఒక ప్రత్యేకమైన చిన్న బుట్ట ఉంటుంది. దానిని 'చెడ్‌పల్లికుళ్ళిని' అని పిలుస్తారు. యువతులకు సహాయంగా ఉన్న యువకుడు ఎనిమిదవ రోజు ఆ దేవత బుట్టని ఎవరికీ తెలియకుండా తీసుకెళ్లి దాచి పెడతారు. ప్రతి రోజూ బుట్టలకు పూజలు చేస్తున్న యువతులు ఆ బుట్టను తిరిగివ్వాలని అతడిని బతిమిలాడతారు. అప్పుడతను తీజ్ తల్లిదండ్రుల పేర్లు చెప్పాలని, అప్పుడే తానా బుట్టను ఇస్తానని చెప్తాడు. తీజ్ దేవత తల్లి మహాలక్ష్మమ్మ, తండ్రి సేవాలాల్ మహరాజ్ అని యువతులు సమాధానం ఇస్తారు. దీంతో అతడి తాను దాచిపెట్టిన బుట్టను ఇచ్చేస్తాడు. వారా బుట్టను తిరిగి పందిరిపై ఉంచుతారు. అనంతరం పందిరిపై నుంచి బుట్టలను దించుతారు. ఆ రోజంతా ఊయల ఊగుతూ మహిళలు, యువతులు సరదాగా గడుపుతారు. డప్పుల మోతలు, పాటలు, నృత్యాలతో తండాలు మారుమోగుతాయి. సాయంత్రం మొలకల నుంచి తీజ్‌ను తీసి నాయకుడి రుమాలులో పెడతారు. నాయకుడితో పాటూ తండాలోని వారందరినీ ఒక చోట కూర్చోబెట్టి తీజ్ బుట్టలకు పూజలు చేస్తారు. గిరిజన యువతులు మొలకలను తీసి వారి రుమాలులో, చెవుల మధ్యన ఉంచుతారు. తొమ్మిది రోజుల పాటు తమ పూజలందుకున్న తీజ్ తమను వదిలి పెట్టి వెళ్లిపోతుందంటూ బాధతో దుఃఖిస్తారు.


తీజ్ పందిరి వద్ద సంప్రదాయ నృత్యం చేస్తున్న గిరిజన మహిళలు (ఫైల్)

సౌదీ నుంచి 23 రోజులకే

పల్లెగడ్డకు శవం

- తెలంగాణ గల్ఫ్ వర్కర్స్ అసోసియేషన్ విశేష కృషి


మల్లయ్య (ఫైల్)

నారాయణపేట: సౌదీ అరేబియాలో గుండెపోటుతో మరణించిన కోస్గిమండలం పోలేపల్లి పల్లెగడ్డ గ్రామానికి చెందిన తడకలి మల్లయ్య(40) మృతదేహం ఈనెల 3న స్వగ్రామానికి చేర్పించడంలో తెలంగాణ గల్ఫ్ వర్కర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు నందిదేవేందర్‌రెడ్డి విశేష కృషి చేశారని చెప్పవచ్చు. 2014లో సౌదీలోని దమ్మామ్‌కు జీవనోపాదికి వెళ్ళిన మల్లయ్య సెలవుపై వచ్చి తిరిగి సౌదీకి వెళ్ళాడు. గతనెల జూలై 13న మల్లయ్య మృతిచెందినట్లు తోటి కూలీలు ఫోన్ ద్వారా భార్య శ్యామలమ్మకు సమాచారమిచ్చారు. 14న జిల్లాకలెక్టర్ రొనాల్డ్‌రోస్‌కు తన భర్త ఆచూకి తెలిపి తమ వద్దకు చేరేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం సమర్పించింది. ఆంధ్రజ్యోతిలో ప్రముఖంగా ప్రచురించిన కథనంతో తెలంగాణ గల్ఫ్ అసోషియేషన్ వర్కర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు నంగి దేవేందర్‌రెడ్డి గల్ఫ్ అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడి శవాన్ని రప్పించేలా చర్యలు తీసుకున్నారు. మృతుడికి భార్యతో పాటు పదోతరగతి చదువుతున్న భ్రమరాంభిక, 8వ తరగతి చదువుతున్న మహేశ్వరి, మూడో తరగతి చదువుతున్న గణేష్‌లు సంతానం ఉన్నారు. మృత దేహన్ని సౌదీనుంచి ఇండియాకు త్వరగా పంపాలని నంగి దేవేందర్‌రెడ్డి మధద్ ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా ఇండియన్ ఎంబాసికి, భారత విదేశాంగ దృష్టికి తీసుకువెళ్ళారు. తెలంగాణ ఎన్ఆర్ఐ మంత్రి కేటీఆర్‌కు వినతిపత్రం ఈమేయిల్ ద్వారా పంపించారు. ఎట్టకేలకు 23రోజుల తర్వాత శవం ఇండియాకు చేరింది. శవపేటిక రవాణాకు హైదరాబాద్ ఏయిర్‌పోర్ట్‌నుంచి మహబూబ్‌నగర్ జిల్లా కోస్గి మండలం పల్లెగడ్డ వరకు తెలంగాణ ఎన్ఆర్ఐ విభాగం వారు ఉచిత అంబులెన్స్ సౌకర్యం కల్పించారు.

రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈమూడేళ్లలో గల్ఫ్‌దేశాల్లో నివసిస్తున్న తెలంగాణ ప్రవాసీ కార్మికులు వివిద కారణాలతో 600ల మందికి పైగా చనిపోయారని శంషాబాద్, హైదరాబాద్ ఏయిర్‌పోర్ట్‌లోని డెత్ రిజిస్టర్‌లో నమోదయియ్యాయని తెలంగాణ గల్ఫ్ వర్కర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు నంగి దేవేందర్‌రెడ్డి తెలిపారు. గల్ఫ్ మృతుల కుటుంబాలకు రూ.5లక్షలు, మృతధన సహాయం చెల్లించాలని 2008లో ఉద్యమనాయకుడిగా కేసీఆర్ అప్పటి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారన్నారు. కానీ అధికారంలోని వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ ఆమలు చేయడం లేదని విమర్శించారు. విదేశీ మారక ద్రవ్యాన్ని అర్జిస్తూ దేశ ప్రగతికి పాటుపడుతున్న గల్ఫ్ కార్మికులు చనిపోయిన సందర్భాల్లో వారిని ఆదుకోవడం ప్రభుత్వాల బాధ్యతఅని దేవేందర్‌రెడ్డి అన్నారు. గల్ఫ్ దేశాల్లో ఇబ్బందుల్లో ఉన్నవారు సలహాలు, సహాయం కోసం తెలంగాణ గల్ఫ్ వర్కర్స్ అసోషియేషన్ హెల్ప్‌లైన్ నెంబర్ 814 358 8886కు సంప్రదించాలన్నారు. సౌదీనుంచి నెలల తరబడి శవాల తరలింపు సమయం పడుతున్న నేపథ్యంలో 23రోజులకే మల్లయ్య శవం పల్లెగడ్డకు తరలించడంలో దేవేందర్ రెడ్డి కృషి ఎంతో ఉంది.

వరాలిచ్చే కల్పతరువు

మహాలక్ష్మి


ధన్వాడలో..


వనపర్తిలో..



గద్వాలలో సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహిస్తున్న మహిళలు




కల్వకుర్తి : కన్యకాపరమేశ్వరి దేవాలయంలో..


కొల్లాపూర్: మాధవ స్వామి ఆలయంలో ..


నాగర్‌కర్నూల్ అయ్యప్పస్వామి దేవాలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు


జడ్చర్లలోని శ్రీసత్యనారాయణస్వామి దేవాలయంలో

శ్రావణ శుక్రవారం సందర్భంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లో మహిళలు వరలక్ష్మి వ్రతం చేసుకున్నారు. భర్త, పిల్లాపాపల్ని చల్లగా చూడు తల్లీ అంటూ, సుఖ సంపదలు ఇవ్వుతల్లి అంటూ వేడుకున్నారు. ముత్తయిదువులందరూ కలిసి పూజ చేసి, వాళ్లనే వరలక్ష్మి అమ్మవారిగా భావిస్తూ వాయనం సమర్పించుకుని, దీవెనలందుకున్నారు. వాయనం ఇస్తున్నవారు 'ఇచ్చుకుంటినమ్మ వాయనం' అంటూ ఉంటే, పుచ్చుకున్నవారు 'పుచ్చుకుంటినమ్మ వాయనం' అంటూ దీవించారు. అనంతరం అమ్మవారికి ఇష్టమైన ప్రసాదాలు ధూప దీప నైవేద్యాలు పెట్టి మొక్కులు తీర్చుకున్నారు.


అయిజలో..


ఊట్కూర్ శిశు మందిర్‌లో ..



మహబూబ్‌నగర్‌లో సామూహిక వ్రతాలు


అచ్చంపేట: సరస్వతీ శిశు మందిర్‌లో సామూహిక వ్రతాలు


భూత్పూర్‌లోని ఆంజనేయస్వామి దేవాలయంలో..



దారి కనుక్కోండి



సూక్తి

కోపం తెచ్చుకునే హక్కు ఎవరికైనా ఉండొచ్చు.. కానీ ఆ కోపంలో క్రూరంగా ప్రవర్తించే హక్కు మాత్రం ఎవరికీ లేదు.

టంగ్ ట్విస్టర్స్



1. If you're keen on stunning kites and cunning stunts,buy a cunning stunning stunt kite.
2. Sounding by sound is a sound method of sounding sounds.
3. Real rock wall, real rock wall, real rock wall

ప్రేమతో ముద్దిచ్చే తోడేళ్లు





'పోలార్ పార్క్'లోకి అడుగుపెట్టగానే.. ముఖ్య అతిథిపై పూల వర్షం కురిపించినట్లు...వెన్నెల్లాంటి మంచు జల్లులా కురుస్తుంది. చాలా రోజుల తర్వాత కలిసినా ఆత్మీయుల్లా క్రూర మృగాలు ఆలింగనం చేసుకుంటాయి. ఎంతో ప్రేమతో ముద్దిస్తాయి. స్నేహితుల్లా కలిసిపోతాయి. వాటిని వదిలిపోతుంటే. దీనంగా చూస్తుంటాయి.. ఈ పార్కుకు మీకు వెళ్లాలనుందా? అయితే చలో నార్వే!

పోలార్ పార్కు దీన్నే 'పోలార్ జూ'గా కూడా పిలుస్తారు. ఇది 'ట్రోమ్స్' అనే చిన్న దేశంలో ఉంది. నార్వేలోని ప్రసిద్ధ పార్కుగా పేరు పొందింది. ఈ పార్కును 1994, జూన్ 18న ప్రారంభించారు. ఎలుగుబంట్లు, నక్కలు, తోడేళ్లు, పెద్ద అడవి పిల్లి(శివంగి), ధ్రువపు జింకలు, మూస్(లేడి వంటి జంతువు), ఎరుపు జింక, బ్రౌన్ ఎలుగుబంటి జంతువులు ఈ పార్కులో స్వేచ్ఛగా తిరుగాడుతుంటాయి. 112 ఎకరాల్లో ఉన్న ఈ పార్కుల్లో 'తోడేళ్ల క్యాంప్' ప్రత్యేక ఆకర్షణ. ఈ పార్కుకు 12 కిలోమీటర్ల దూరంలోనే 'రోహ్‌కున్ బొర్రి నేషనల్ పార్కు' ఉంది.

సెల్ఫీలకు పోజులు!

ఇక్కడి పార్కులోని తోడేళ్లు మనుషుల్ని చూసి భయపడవు. మనుషుల సమక్షంలో అవి ఆనందంగా గడుపుతాయి. సందర్శకులు తోడేళ్లతో ఎంచక్కా ఆడుకోవచ్చు. మనుషులతో అవి ఇట్టే కలిసిపోతాయి. ప్రేమతో ముద్దులు కూడా ఇస్తాయి. చుట్టూ చేరి తెగ సందడి చేస్తాయి. సెల్ఫీ తీస్తుంటే.. అందమైన పోజులిస్తాయి. అమ్మ ఒడిలో పడుకున్నట్లు.. వాటిపై హాయిగా పడుకున్నా అవి ఏమనవు. మిగతా జంతువులు కూడా సందర్శకులను ఏమీ చేయవు. సందర్శకులు వీటిని మచ్చిక చేసుకోవడానికి తోడేళ్ల ఎన్‌క్లోజర్‌లో గంటపాటు గడపవచ్చు. ఒక రోజు మొత్తం కూడా వాటిలో ఉండొచ్చు. మీతో పాటు తోడేళ్ల శిక్షకులు కూడా ఉంటారు. వాటితో ఎలా మెలగాలో, ఎలా మచ్చిక చేసుకోవాలో వారు సూచిస్తారు. అత్యుత్సాహంతో వాటిని బెదరకొట్టకూడదు. అవి దగ్గరికి వచ్చినప్పుడు నిండైన ఆత్మవిశ్వాసంతో ఉండాలి. ఎందుకంటే అవి భయాన్ని పసిగడతాయి. ఒక్కసారి మచ్చిక అయితే పెంపుడు జంతువుల్లా ఉంటాయి.



మొబైల్ రైడ్..

ప్రకృతి ప్రేమికులకు ఈ పార్కు వీనుల విందే. పార్కులో ఎటూ చూసినా అందాలే. మంచు దుప్పటి కప్పుకున్న పర్వతాలను,రకరకాల జంతువులను చూస్తూ... ఎరుపెక్కిన సూరీడు అందాల మాటున స్నో మొబైల్ వ్యానులో షికారు భలేగా ఉంటుంది.

ఎన్నో అరుదైన జంతువుల మధ్యలో హాయిగా గడపడం..ఓ అనిర్వచనీయమైన అనుభూతి. ఈ పార్కుకు వెళ్లాలంటే ఒకే ఒక్క కండీషన్. అదేంటంటే 15 సంవత్సరాల వయసు దాటిని వారినే ఇందులోకి అనుమతిస్తారు.

రంగులు వేయండి



నవ్వుల్ నవ్వుల్



తండ్రి : ఏరా! ఎన్నిసార్లు ఫోన్ మోగుతున్నా ఎత్తడం లేదు ఎందుకని?
బన్ను : నాన్నా! నన్ను డాక్టర్ బరువులు ఎత్తొద్దని చెప్పారు. అందుకనే!
తండ్రి : !!!!!!!!

=======

టీచర్ : టీవీ వల్ల హింసలు పెరుగుతున్నాయిట నిజమేనా?
చిన్ను : అవును టీచర్ నిజమే! నేను ఎప్పుడు టీవీ ఆన్ చేసినా మా నాన్న నన్ను కొట్టినంత పని చేస్తున్నారు.

చెప్పగలరా?

కూడులో ఉన్నా కానీ గూడులో లేను
తుదిలో ఉన్నా కానీ ఆదిలో లేను
రుచిలో ఉన్నా కానీ శుచిలో లేను
